
కోటి మొక్కలు నాటాం

సంగారెడ్డి టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కోసం హరితదళాల ఏర్పాటు పూర్తి చేయాలని అటవీశాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ పి.కె ఝు సూచించారు. మంగళవారం సచివాలయం నుంచి జిల్లా అధికారులతో ఆయన దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. జిల్లా సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు కోటి మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈనాడు సంగారెడ్డి

బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు



వెంకట చలపతి... రహదారి పక్కన పండ్లు విక్రయించుకొని బతికే సామాన్యుడు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా తనువు చాలించిన అభాగ్యుడు. న్యాయం చేయాలని 2008 నుంచి అధికారులు చుట్టూ తిరిగి అలసిపోయాడు. పేదరికం కారణంగా కుటుంబ నిర్వహణ కష్టంగా మారడంతోపాటు అధికారులూ కరుణించడం లేదనే ఆవేదనతో పురుగుల మందు తాగి ప్రజావాణికి వచ్చాడు. తమ బతుకింతే... మాకు ఎవరూ న్యాయం చేయరంటూ రోదిస్తూ కలెక్టరేట్ ఆవరణలో కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న కొందరు అతడిని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కన్నుమూసిన చలపతి విషాద గాథ రెవెన్యూ విభాగంలో ఉన్న పక్షపాత ధోరణిని మరోసారి తేటతెల్లం చేసింది. పెద్దలకో తీరు... పేదలకో న్యాయమన్నట్లుగా వ్యవహరించడంతో నిరుపేద కుటుంబం ఇంటి పెద్దదిక్కును కోల్పోయింది.

ఇవీ వివరాలు...

- భూమిని వెనక్కి తీసుకున్న వైనం
- వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన అధికారుల నిర్లక్ష్యం
- న్యాయం చేయాలని బాధితుల ప్రదక్షిణలు
- తొమ్మిదేళ్లుగా కనికరించని దైన్యం

అమాయకుడితో ఆడుకున్నారు!

ఈనాడు, సంగారెడ్డి

సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని సర్వే సంఖ్య 599లో మద్రిపూడి గోపాలరావుకు 1974 సంవత్సరంలో ప్రభుత్వం అయిదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఆయన మరణానంతరం ముగ్గురు కుమారులతోపాటు గోపాల్‌రావు భార్య శారదాబాయి తమ పేర్ల మీదకు ఒక్కొక్కరు 1.10 ఎకరాల చొప్పున పౌతి (పట్టామార్పిడి) చేయించుకున్నారు. దుర్భర పేదరికాన్ని అనుభవిస్తున్న గోపాల్‌రావు చిన్న కొడుకు వెంకట చలపతి(35) ఈస్థలంలో చిన్న ఇంటిని నిర్మించుకున్నారు. చిన్నాచితకా పనులు చేసుకుంటూ బతుకీడుస్తున్నారు. ఈ క్రమంలో వీరికి అందించిన భూమిలో సాగు చేయడం లేదనే కారణంతో 2007 సంవత్సరంలో వీరితోపాటు ఇదే గ్రామానికి చెందిన మరో 25 మందికి రెవెన్యూ అధికారులు తాఖీదులు జారీ చేశారు. 2008 ఏప్రిల్ 2న ఈ 26 మందికి చెందిన 48.07 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకుంటోందని ఒక ఆదేశమిచ్చారు. సాగు చేయనందున, ఇచ్చిన తాఖీదులకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వని కారణంగా 26 మంది నుంచి భూములు తీసుకుని ప్రభుత్వపరం చేస్తున్నట్లు అందులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా వ్యవహరించారు. తాము వివిధ రకాల కారణాలతో సాగు చేసుకోలేకపోయామని, దయచేసి భూమిని తమ పేర్ల మీదే ఉంచాలని వెంకటచలపతితోపాటు అతడి కుటుంబసభ్యులు అధికారులకు విన్నవించుకున్నారు. అప్పటి ఆర్డీఓనూ...మిగతా 7లో


ఈనెల 21న కలెక్టర్‌ను కలిసేందుకు కుటుంబసభ్యులతో కలిసి కలెక్టరేట్ వద్దకు వచ్చిన చలపతి

మగదిక్కులేని వారయ్యారు...

గోపాల్‌రావు మొదటి కుమారుడు రఘుపతి, మూడో కూమారుడు చలపతి. వీరిద్దరూ ఈ భూమి కారణంగానే చనిపోయారని వారి కుటుంబీకులు చెబుతున్నారు. రఘుపతి పదేళ్లక్రితం మరణించడంతో ఆయన భార్య శైలజ చిన్నాచితకా పనులు చేసుకుంటూ తన కూతురు సుచిత్రను చదివిస్తున్నారు. చలపతి మరణించడంతో ఆరేళ్ల తన కూతురిని ఎలా సాకాలని, తమకు ఎవరు దిక్కని ఆయన భార్య స్వాతిరత్న దీనంగా విలపిస్తున్నారు.

ఎలా వస్తున్నాయో చూడాలి...

కేవలం ఈ కుటుంబంతోపాటు మరో వ్యక్తికి చెందిన భూములు మాత్రమే ప్రభుత్వపరం చేసి... మిగతా 21 మంది పేర్లు యథాతథంగా పహాణీల్లో కొనసాగిస్తున్నారు. వారే పంటలూ సాగు చేసుకుంటున్నారు. ఇదే విషయమై సంగారెడ్డి తహసీల్దారు విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా... మిగతా 21 మంది పేర్లు ఎలా పహాణీల్లో కొనసాగుతున్నాయనే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా ఉన్నతాధికారులు విన్నవించి బాధిత కుటుంబానికి రెండు పడక గదుల ఇళ్లను మూడింటిని అందిస్తామని హామీ ఇచ్చారు.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ నేడే

నారాయణఖేడ్, న్యూస్‌టుడే: వెనుకబడిన ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉప కాల్వను తవ్వనున్నారు. ఈమేరకు వివరాలను రైతులకు వెల్లడించడానికి బుధవారం నారాయణఖేడ్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. కార్యక్రమం కోసం స్థానిక మంగల్‌పేటలోని వేడుక వేదికలో ఏర్పాట్లు చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్యానర్‌లు, కుర్చీలను సమకూర్చారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఖేడ్ మండలంలోని నిజాంపేట, ర్యాలమడుగు, నర్సాపూర్, నమ్లిమేట్, మాధ్వార్, వెంకటాపూర్, జూకల్, నారాయణఖేడ్, హన్మంత్‌రావు పేట, లింగాపూర్, బాణపూర్, జూజల్‌పూర్, చందాపూర్, జగన్నాథ్‌పూర్, ఆనంతసాగర్, సత్యగామ గ్రామాల ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు వివరించాలని తహసీల్దారు తారాసింగ్ సూచించారు.

పురపాలకంలో మట్టి గణపతులు

మొదటి సారిగా పంపిణీకి శ్రీకారం ● హెచ్ఎండీఏ నుంచి వచ్చిన విగ్రహాలు


మట్టి గణపతుల ప్రతిమలను తీస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

సంగారెడ్డి పురపాలక సంఘం అధికారులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడ లేనివిధంగా పురపాలక సంఘంలో మొదటిసారిగా ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ మొత్తం హెచ్ఎండీఏ పరిధిలో ఉండడంతో ఇక్కడికి రెండు వేల విగ్రహాలను మంగళవారం పంపించారు. వీటిని సమావేశ మందిరంలో సిబ్బంది భద్రపరిచారు. ఈనెల 24న స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పురపాలక సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మిల చేతుల మీదుగా పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడంలో భాగంగా ఇక్కడికి ప్రత్యేకంగా తెప్పించారు. వచ్చే సంవత్సరం మరిన్ని తీసుకొస్తామంటూ కమిషనర్ కుమారస్వామి తెలిపారు. ప్రతిమలు తక్కువ సంఖ్యలో వచ్చినందున అన్ని వార్డులకు సమానంగా కేటాయించాలని కౌన్సిలర్లు కోరుతున్నారు. బల్దియ మొదటిసారిగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తుండడంతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఇదే స్ఫూర్తితో మరింతమంది మట్టి విగ్రహాల పంపిణీకి ముందుకు వచ్చే అవకాశముంది.

నిఘా పదునెక్కింది



- రోజువారీ స్టేషన్లలో సీసీ ఫుటేజీల పరిశీలన
- తద్వారా కాగితపు రహిత చలానాకు సమాయత్తం
- జరిమానా చెల్లించకుంటే వాహనం జప్తునకు ఆదేశాలు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే

జిల్లాలోని వాహనదారుల్లో క్రమశిక్షణ తీసుకురావాలని పాలకులు సంకల్పించారు. ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్న వారిపై కొరడా ఝులిపించాలని అధికారులు సమాయత్తమయ్యారు. ఇందుకు అందుబాటులో ఉన్న నిఘానేత్రాలు వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నరు. అన్ని ఠాణాల పరిధి సీసీ కెమెరాల ఫుటేజ్‌లను నిత్యం పరిశీలించనున్నారు. రోజువారీ వివరాలు సేకరించి ట్రాఫిక్ నిబంధనలు ధిక్కరించిన వాహనదారుడికి జరిమానా విధిస్తారు. వాహనం నంబరు ఆధారంగా సంబంధిత చిరునామాకు ఈ-చలానా పంపనున్నారు. దీంతో వారు స్థానిక ఠాణాలో చలానా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.

నగరానికి ఆనుకుని...

సంగారెడ్డి జిల్లా పూర్తిగా హైదరాబాద్‌కు ఆనుకొని ఉంది. వాహనదారులు నిత్యం జిల్లా శివారు మండలం అయిన న్యాల్‌కల్ వరకు రాకపోకలు సాగిస్తున్నారు. అలానే పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతస్థాయిలో అధికారులు కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఉన్న సిబ్బందిని వినియోగించుకొని సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారుడిని ఆపకుండా వదిలేసే సమయంలో ఫొటో తీస్తారు. దీని ఆధారంగా జరిమానా విధిస్తారు. వాహనం నంబరు ఆధారంగా చిరునామాకు ఈ- చలానా రూపంలో జరిమానా వివరాలు పంపుతారు. అదే సమయంలో ఇది అంతర్జాలంలో నిక్షిప్తమై ఉంటుంది. జరిమానా చెల్లించిన తర్వాత మాత్రమే డిలీట్ అయ్యేటట్లు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు.

ప్రత్యేక యాప్...

ట్రాఫిక్ విభాగానికి ప్రయోజనంగా ఉండేలా ప్రత్యేకంగా హైదరాబాద్ ట్రాఫిక్‌లైవ్ అనే యాప్‌ను రూపొందించారు. దీనిలో ఆటో కిరాయిని దూరాన్ని బట్టి అంచనా వేయడం, ఆటోవాలా మోసం చేస్తే తక్షణం జరిమానా, జిల్లాలో ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ పరిస్థితిని అంచనా వేయడం, ఈ-చలానాల పరిస్థితి, వాహనానికి సంబంధించిన ఆర్‌టీఏ వివరాలు వంటివి ఉన్నాయి. జిల్లాకు చెందిన ట్రాఫిక్ విధానం హైదరాబాద్‌తో అనుసంధానం చేశారు. దీంతో జిల్లాకు చెందిన వాహనాలు హైదరాబాద్‌లో ప్రయాణం చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనం నంబరు ఆధారంగా యాప్‌లో వివరాలు తనిఖీ చేస్తారు.

ఈ- చలానాపై సిబ్బందికి తర్ఫీదు

వాహనదారుడికి ఈ-చలానా విధించే విధానంపై ముందస్తుగా జిల్లాలో నలుగురికి హైదరాబాద్‌లో తర్ఫీదు ఇచ్చారు. ఇందులో సీఐ, ఎస్‌ఐ, ఇద్దరు సిబ్బంది తర్ఫీదు పొందారు. ప్రస్తుతం పటాన్‌చెరు, సంగారెడ్డిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి. వీటిలో ఇద్దరు సీఐలతో పాటు నలుగురు ఎస్సైలు 70 మంది సిబ్బంది ఉన్నారు. వీరు జిల్లా మొత్తం ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి ఉంటుంది. ముందుగా సీఐ, ఎస్‌ఐలకు ట్యాబ్‌లు సమకూర్చి రవాణా శాఖకు చెందిన అంతర్జాలానికి అనుసంధానం చేశారు. వాహనాల తనిఖీలు జరుపుతున్న సమయంలో వాహనం ఎవరి పేరుపై ఉంది. గతంలో జరిమానాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయా ఉంటే వాహనాన్ని స్వాధీనం చేసుకొని జరిమానాలు పూర్తిగా చెల్లించిన తర్వాతే వాహనాన్ని విడుదల చేస్తారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

–శ్రీనివాస్‌నాయుడు, ట్రాఫిక్ సీఐ



ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యక్ష ప్రమేయం లేకుండా ఈ-చలానా విధానం అమల్లోకి తీసుకొస్తాం. సాక్ష్యాధారాలతో వాహనదారుడు కెమెరాల్లో బందీ అవుతారు. ఆ తర్వాత పరిస్థితిని బట్టి జరిమానా విధిస్తాం. అంతర్జాలం ద్వారా చిరునామా తీసుకొని పోస్టు ద్వారా ఈ-చలానా ఇంటికి పంపుతాం. హైదరాబాద్ తరహా విధానం జిల్లాలో అమలు చేయాలనే తపన ఉంది. శిక్షణ సైతం పూర్తికావించాం.

దానిలో ఏమైనా జరిమానాలు పెండింగ్‌లో ఉంటే అప్పటికప్పుడు పాతకొత్త జరిమానాలు వసూలు చేస్తారు. ఇప్పటికే రామచంద్రాపురం సైబరాబాద్ పరిధిలో ఉండడంతో ఈ-చలానాలు విధిస్తున్నారు.

ముఖ్య పట్టణాల్లో...

జిల్లాలోని ముఖ్యమైన పట్టణాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని అధికారులు గుర్తించారు. పటాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, రుద్రారం వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. పారిశ్రామిక అభివృద్ధి ఉండటంతో భారీ వాహనాల ప్రయాణాలు ఎక్కువగా సాగుతున్నాయి. పటాన్‌చెరు, పాశమైలారం, రుద్రారం పారిశ్రామికవాడలకు సంబంధించిన భారీ వాహనాలు ఎక్కువగా ఉంటున్నాయి. సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ పట్టణాల్లో ట్రాఫిక్ పెరిగిపోతోంది. జహీరాబాద్ విషయంలో ఈ మధ్యకాలంలో కర్ణాటకకు సంబంధించిన వాహనాల రాకపోకలు ఎక్కువగా సాగిస్తున్నారు. పటాన్‌చెరు నుంచి జహీరాబాద్ వరకు జాతీయ రహదారి వెంబడి సీసీ కెమెరాలు ఉన్నాయి. వాటి ఫుటేజ్ ఆధారంగా జరిమానాలు విధిస్తారు.

ఇతర రాష్ట్రాల వాహనాలు...

ప్రస్తుతం రూపొందించిన యాప్ రాష్ట్ర ఆర్‌టీఓ కార్యాలయానికి అనుబంధంగా రూపొందించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఆర్‌టీఓ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో వివరాలు అంతర్జాలానికి రావడం లేదు. దీంతో పక్కరాష్ట్రాల నుంచి ముడిసరకులతో రవాణా చేస్తున్న వాహనాలను స్వయంగా ఆపి తనిఖీలు చేస్తారు. అలానే ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినా నేరుగా ఆపుతారు. స్థానికంగా పారిశ్రామిక వాడలు ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నాయి.

ఏటీఎం చోరీకి విఫలయత్నం

ఐడీఏ బొల్లారం, జిన్నారం: మండలంలోని ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని యాక్సిక్ బ్యాంకు ఏటీఎం చోరీకి విఫలయత్నం జరిగింది. పారిశ్రామిక ప్రాంతంలో గల ఏటీఎంలోకి సోమవారం రాత్రి ఒక వ్యక్తి చొరబడి కట్టింగ్ ప్లేయర్‌తో డబ్బులు పెట్టే బాక్సును తీసేందుకు ప్రయత్నించాడు. అయితే అది సాధ్యం కాకపోవడంతో వెళ్లిపోయారు. దీనిపై ఐడీఏ బొల్లారం సీఐ సతీష్‌రెడ్డిని వివరణ కోరగా.. తమకు ఇప్పటి వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

నిషా తగ్గి ఒకరు మృతి..!

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటకు చెందిన వడ్ల వీరయ్య(55) నిషా కల్లు లభించకపోవడంతో గత మూడు రోజులుగా అస్వస్థతకు గురయ్యాడు. మంగళవారం ఇంటి వద్ద కూర్చొన్న చోటనే ప్రాణాలు వదిలాడు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

రేషన్ కార్డు మంజూరైనా..

సరకులు ఇవ్వని డీలర్



రేషన్ కార్డు కోల్పోయిన తల్లీకూతురు

హత్నూర: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ప్రభుత్వం ఓ పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేసినా సరకులు ఇవ్వకుండా డీలర్ ఇబ్బందులకు గురి చేస్తున్న ఉదంతమిది. ఆరు నెలలుగా పనులన్నింటిని వదులుకొని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమకు కార్డు మంజూరైన విషయాన్ని తెలుపకుండా జాగ్రత్త వహించిన వైనం 'న్యూస్‌టుడే' చొరవతో వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఆరేగళ్ల బాలమణి అనే మహిళకు కుమారుడు రవి, కూతురు రజిత ఉన్నారు. వీరిది పేద కుటుంబం కావడంతో రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. గతంలో ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డు ద్వారా ప్రతి నెల సరకులు తీసుకుని జీవనోపాధి పొందారు. ఉన్నట్టుండి కారణాలు తెలియకుండానే వారి రేషన్ కార్డును తొలగించారు. కార్డును తిరిగి మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను కోరుతూ మీ-సేవా కేంద్రంలో దరఖాస్తు చేశారు. ఆ పేద కుటుంబాన్ని అర్హులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గత జూన్‌లో కొత్త కార్డును మంజూరు చేసింది. అయితే ఈవిషయాన్ని రేషన్ డీలర్ సదరు మహిళకు సమాచారం ఇవ్వకుండా ఒకరికి ఆరు కిలోలు చొప్పున ముగ్గురికి మొత్తం 18 కిలోల బియ్యంతో పాటు ఇతర సరకులను సైతం పంపిణీ చేయడం లేదు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' సంప్రందించగా.. రెవెన్యూ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో పరిశీలించగా.. 369340792173 నెంబర్‌తో కొత్త రేషన్ కార్డు బాలమణి కుటుంబానికి మంజూరైనట్లు వివరాలు నమోదై ఉన్నాయి. దీంతో బాధిత కుటుంబం ఆశ్చర్యానికి గురైంది. మూడు నెలలుగా సరకులు ఇవ్వకుండా మభ్యపెట్టారని వాపోయారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' స్థానిక తహసీల్దార్ ప్రభావతి వివరణ కోరగా విచారణ చేపట్టి సరకులు ఇవ్వడం లేదని వాస్తవమని తేలితే డీలర్‌పై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

కల్పగూరు, సంగారెడ్డి రూరల్: మధ్యాహ్న భోజన వివరాలు దస్త్రాల్లో నమోదు చేయనందుకు కల్పగూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రేఖారాణిని సస్పెన్షన్ చేస్తూ.. జిల్లా విద్యాధికారిణి విజయకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల రికార్డులు రాయకపోవడంతో పాటు, సర్పంచి గతంలో ఆమెపై జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన తర్వాత సస్పెన్షన్ ఆదేశాలు ఇచ్చారు.

మరుగుదొడ్డి గుంతలో పడి బాలుడి మృతి

మనూరు: ఆడుకొంటుండగా ప్రమాదవశాత్తు మరుగుడ్డి నిర్మాణం గుంతలో పడి ఓ బాలుడు మృతిచెందిన ఘటన నాగల్‌గిద్ద మండల పరిధిలోని గంగారాం తండాలో మంగళవారం రాత్రిజరిగింది. తండావాసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని చింతకి గ్రామానికి చెందిన అంజిబాయి-శంకర్‌ల కొడుకు యోగేష్(4) ప్రమాదవశత్తు మరుగుదొడ్డి నిర్మాణం గుంతలోపడి మృతిచెందాడు. అంజిబాయి చింతకి నుంచి తల్లిగారింటికి పండుగ కోసం గంగారాం తండాకు వచ్చింది. కుటుంబ సభ్యులు ఇంటి పనుల్లో నిమగ్నమయ్యారు. బాలుడ ఇంటి పక్కన ఆడుకొంటుండగా ప్రమాదవశాత్తు గుంతలో పడి మృతిచెందాడు.

జర్నలిస్టుల పిల్లలకు 'ప్రైవేటు'లో ఉచిత విద్య

సిద్దిపేట, న్యూస్‌టుడే: జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని విద్యాధికారి కృష్ణారెడ్డి మంగళవారం ఉత్తర్వు జారీ చేశారు. దీన్ని అమలుచేయాలని ప్రైవేటు పాఠశాలలను ఆదేశించారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి ఆద్వర్యంలో ప్రతినిధి బృందం రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, డీఈఓ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు ఈ దిశగా చర్యలు చేపట్టాలని డీఈఓను తాజాగా ఆదేశించారు. దీంతో ఉత్తర్వులు జారీ చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి: జగ్గారెడ్డి

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎం.వెంకటచలపతి రావు (35) కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ విప్, కాంగ్రెసు అధికార ప్రతినిధి జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆస్పత్రి మార్చురీ గదిలో వెంకట చలపతిరావు మృత దేహాన్ని పరిశీలించారు. నష్ట పరిహారం ఇచ్చే వరకు వైద్య పరీక్షలు చేయవద్దని సాయంత్రం వరకూ పట్టు బట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2008లో వెంకటచలపతి రావు కుటుంబ సభ్యులకు చెందిన ఐదెకరాల భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. ఎలాంటి తాఖీదులు, పరిహారం ఇవ్వలేదని తెలిపారు. బాధితులు కలెక్టర్, రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదని చివరికి ఎం. వెంకటచలపతి రావు పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆయన మృతి చెందారని ఆరోపించారు. చట్టం ప్రకారం రెవెన్యూ అధికారులు వ్యవహరించకుండా బాధితులకు అన్యాయం చేయటం సరికాదన్నారు. అదే భూమిలో డిసెంబర్ 12న, 2014న జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం భవనానికి రూ.2 కోట్లతో పనులకు మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఆ కుటుంబ సభ్యులకు ఎకరం చొప్పున భూమి, రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న భారీ పోలీసుల బలగాలతో ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి ఆస్పత్రికి రావాలంటూ.. బాధితులకు న్యాయం చేయాలని జగ్గారెడ్డి స్థానిక తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు కోరడంతో ఆర్‌డీవో ఆస్పత్రికి వచ్చారు. పలుమార్లు జగ్గారెడ్డి, డీఎస్పీ, ఆర్‌డీవో నష్టపరిహారం, భూ సమస్యపై చర్చలు జరిపారు. చివరికి ఆర్‌డీవో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు కుమారులకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పథకంలో ఇళ్లు ఇస్తామని, ఆ భూమికి సంబంధించిన కోర్టు కేసు.. త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇవ్వటంతో జగ్గారెడ్డి ఆందోళన విరమించారు. మృతదేహానికి శవ పరీక్షలు అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఈ నిరసనలో కాంగ్రెసు నాయకులు బర్ల భిక్షపతి, కూన సంతోష్‌కుమార్, కిరణ్ గౌడ్, నవాజ్, కుమర్, అరుణ్‌కుమార్, మోహన్, కౌన్సిలర్ కసినిరాజు, సంగారెడ్డి మండలం మాజీ ఎంపీపీ జూలకంటి ఆంజనేయులు, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎస్.కె.సాబెర్ పాల్గొన్నారు.



వెంకటచలపతిరావు మృత దేహాన్ని పరిశీలిస్తున్న మాజీ విప్ జగ్గారెడ్డి

మీ కాలనీ కళ తప్పుతోందా...!

వెంటనే వాట్సప్ చేయండి

పంపాల్సిన వారు: సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట, జోగిపేట మున్సిపాలిటీల స్థానికులు.

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

జిల్లాలో ఇటీవల ఆగిఆగి వర్షాలు కురుస్తున్నాయి. ఈ పరిస్థితి ప్రజలు అధికంగా నివసించే, ఇరుకు వీధులు ఉండే పట్టణాలకు అశనిపాతం వంటిది. నీళ్లు నిలుస్తుండటంతో వీధుల్లో పరిశుభ్రత అధ్వానంగా మారుతుంది. చాలాచోట్ల రోడ్లపై గుంతలు పడతాయి. వాహనాల రాకపోలకు విఘాతమూ కలుగుతుంది. కాలువల్లో చెత్తాచెదారం చేరుతుండటంతో మురుగు రోడ్లపై పారుతుంది. ఇలాంటి సమస్యలతో మీరు కూడా అవస్థలు పడుతున్నారా? వెంటనే ఫొటోలు తీసి ఈనెల 24వ తేదీ వరకు మాకు వాట్సప్‌లో పంపండి. మీరు పంపిన వాటిలో నుంచి సమస్యల తీవ్రత అధికంగా ఉన్న వాటిని ఎంపిక చేసి, ప్రచురిస్తాం. అధికారులు, మీ ప్రాంత ప్రజాప్రతినిధులు వాటిపై దృష్టి నిలిపే అవకాశముంది. ఇంకెందుకు ఆలస్యం.. మీ కెమెరా, స్మార్ట్‌ఫోన్‌కు పని చెప్పండి. మీ ప్రాంతంలోని అపరిశుభ్రత, రోడ్ల సమస్యల ఫొటోలను వెంటనే వాట్సప్‌లో పంపించండి. మీ పేరు, నివసిస్తున్న పట్టణం, సమస్య ఏ వీధిలో ఉందో వివరాలను స్పష్టంగా తెలపండి.



ఈనెల 24(గురువారం) మధ్యాహ్నం 2 గంటల్లోపు... ఫొటోలు పంపాల్సిన వాట్సప్ సంఖ్యలు 80085 73235, 98495 94707

ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమే

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సంగారెడ్డి టౌన్: కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు భారీగా టీఎంయూలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్మికులు అడిగిన దానికంటే ఎక్కువ ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సకల జనుల సమ్మె కాలంలో ఆర్టీసీ కార్మికులు ఉద్యమ స్ఫూర్తిని చాటారన్నారు. ఎమ్మెల్యే కోటా నిధుల నుంచి సదాశివపేటలో ప్రయాణప్రాంగణ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. రూ.1.30కోట్లతో ప్రయాణ ప్రాంగణ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనచేయనున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి డిపో ఆవరణలో మహిళా ఉద్యోగులకు విశ్రాంతి భవనానికి రూ.5లక్షలు మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు.

కార్మికుల పక్షాన పోరాటం: టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి

ఆర్టీసీ కార్మికుల పక్షాన ఉండేది తమ యూనియన్ మాత్రమేనని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి పేర్కొన్నారు. ఐక్య పోరాటం, త్యాగాల వల్లే 44 శాతం ఫిట్‌మెంట్ సాధ్యమైందన్నారు. ఆర్టీసీ అధికారులు కార్మికుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించటాన్ని తప్పుపట్టారు. కొత్త పీఆర్సీ కోసం ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైందని తెలిపారు. మెరుగైన ఫిట్‌మెంట్ సాధిస్తామన్న నమ్మకం ఉందని తెలిపారు. త్వరలో కార్మికుల తల్లిదండ్రులకు కూడా ఆరోగ్య సేవలు అందించే విషయమై చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీమా మొత్తాన్ని కూడా ఎక్కడా లేనివిధంగా పెంచేందుకు కృషి చేశామన్నారు. సీసీఎస్‌లో సభ్యత్వం ఉన్న కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.11లక్షలు, సాధారణ మరణమైతే రూ.6లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. టీఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండేది తమ యూనియన్ మాత్రమేనన్నారు. అనంతరం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఎంప్లాయీస్ యూనియన్ నుంచి టీఎంయూలోకి చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెరాస జిల్లా అధ్యక్షులు మురళీయాదవ్, టీఎంయూ రాష్ట్ర నాయకులు రాజలింగం, బాల్‌రెడ్డి, యాదయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పీరయ్య, పి.ఎస్ నారాయణ, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, నవాజ్ పాల్గొన్నారు.



జహీరాబాద్‌లో పట్టణంలో పేరుకుపోయిన చెత్తకుప్ప

- 'కాలుష్య రహిత భూమి'కి ఎయిర్ క్లీన్ అథారిటీ
- టోక్యో మాదిరిగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు
- మంత్రి కేటీఆర్ ఆదేశంలో అధికారుల్లో కదలిక

ఇక సూపర్ పురపాలికలు

న్యూస్‌టుడే, జహీరాబాద్

పాలకులెందరో మారుతున్నారు.. ప్రభుత్వాలెన్నో మారుతున్నాయి. సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా ఫలితం లేకుండా పోతుంది. కూడళ్లల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు ఒక వైపు.. మురుగుతో నిండిపోయి రహదారులపై అస్తవ్యస్తంగా పారే కాల్వలు మరోవైపు, పరిసరాల్లో వెలసిన పరిశ్రమల ద్వారా వదిలే రసాయనాలు, వాయు కాలుష్యం... ఇలా రకరకాల కారణాల వల్ల స్వచ్ఛమైన గాలి లభించక జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భరించలేని మురుగు, రసాయనాల వాసనల నుంచి పురపాలిక వాసులకు 'క్లిన్ ఎయిర్ అథారిటి' విముక్తి కల్గించనుంది. రాష్ట్ర పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలోని నగరాలు, పురపాలికల్లో కాలుష్య భూతాన్ని అరికట్టేందుకు ఆ శాఖ అధికారులు సరికొత్త ప్రణాళికను అమలు చేయాలని యోచిస్తున్నారు. జపాన్‌లోని టోక్యోలో లాగా ఇక్కడ కూడా 'క్లిన్ ఏయిర్ అథారిటి' రాష్ట్ర పురపాలికల్లో ఏర్పాటు చేయడానికి ఏరాపట్లు జరుగుతున్నాయి.

ఎందెందు వెతికినా.. సమస్యలే!

సంగారెడ్డి జిల్లాలోని మూడు పురపాలికలు 'మూడు, మూడే చేను బీడే' అన్న చందంగా తయారయ్యాయి. జిల్లా కేంద్రం సంగారెడ్డి సహా జహీరాబాద్, సదాశివపేట పురపాలికల్లో పారిశుద్ధ్య పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ కూడా మురుగు కాల్వల వ్యవస్థ సక్రమంగా లేకపోగా, చెత్తకుప్పల తొలగింపు తీరు అలాగే ఉంది. దీంతో దుర్వాసన, ఈగలు దోమలతో ప్రజలు వ్యాధులతో సతమతమవుతున్నారు. సంగారెడ్డి పురపాలికలో మొత్తం 72 వేల పైచిలుకు జనాభా, 31 వార్డులు, 53 వేల పైచిలుకు జనాభా, 24 వార్డులు కలిగిన జహీరాబాద్ పురపాలిక, 65 వేల జనాభా, 23 వార్డులు కలిగిన సదాశివపేట పురపాలికలోని ఏ వార్డుకు వెళ్లినా మురుగు కాల్వల సమస్య, చెత్తకుప్పల సమస్య ఉంది. కొన్ని వార్డుల్లోకి వెళ్లామంటే ముక్కుపుటలు అదిరేలా వాసన, వాంతులు చేసుకునేలా పరిస్థితి నెలకొన్నాయి. జహీరాబాద్‌లో రోజుకు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులు, సంగారెడ్డిలోని 50 మెట్రిక్ టన్నులు, సదాశివపేటలోని 40 మెట్రిక్ టన్నుల చెత్త వస్తున్నప్పటికీ కొంత డంపు యార్డులకు, మరికొంత పట్టణ చివరల్లోకి తరలించి పారేస్తున్నారు. డంప్‌యార్డుల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవంతో పరిసరాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు సంగారెడ్డి పట్టణానికి రాత్రి సమయంలో పటాన్‌చెరు పారిశ్రామిక వాడ నుంచి రసాయన వాసన వస్తుండగా, సదాశివపేట, జహీరాబాద్ పురపాలిక పరిధిలోనూ, పరిసరాల్లో వెలసిన పరిశ్రమల వల్ల రసాయనాలతో కూడిన వాసన వ్యాపిస్తుంది. ఒక్కోసారి జహీరాబాద్ పట్టణంలోని ప్రజలు ఊపిరి పీల్చుకోలేనంతగా వాసన కమ్ముకుంటుంది. ప్రస్తుతం ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళిక అమలైతే జిల్లాలోని మూడు ప్రాంతాల్లోని పట్టణవాసులకు ప్రయజనం కలుగనుంది.



అస్తవ్యస్తంగా డంప్‌యార్డు నిర్వహణ

అమలైతే బహుబాగు

రాష్ట్రంలో క్లీన్ ఎయిర్ అథారిటీని ఏర్పాటు చేసి అన్ని నగరాలు, పట్టణాలకు అను సంధానించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. జపాన్‌లోని టోక్యో నగరంలో మాదిరిగా కాలుష్య రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. దీని ప్రకారం అన్ని పురపాలిక సంఘాలు, నగరపాలక సంస్థల్లో చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా దాన్ని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయనున్నారు. రెండు నెలల్లో దీనిపై ప్రణాళిక రూపొందించి అథారిటి ఏర్పాటు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చట్టాన్ని చేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. చెత్త ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, చెత్తలో విద్యుత్తు ఉత్పత్తికి ఉపయోగపడే దాన్ని వేరుచేసి ఉత్పత్తి కేంద్రాలకు పంపించడమే కాకుండా, మిగిలిన చెత్తను సేంద్రియ ఎరువులకు తరలించాలని యోచిస్తోంది. ఇది అమలైతే జిల్లాలోని మూడు పురపాలికల్లోని ప్రజలు దశబ్దాలుగా ఎదుర్కొంటున్న కాలుష్య బాధల నుంచి విముక్తి కల్గుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధిని కాదు... ప్రజావ్యతిరేక విధానాలనే ప్రతిఘటిస్తాం

నిమ్జ్ భూనిర్వాసితుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

న్యాల్‌కల్: రాష్ట్రంలో పరిశ్రమలు, ప్రాజెక్టుల ఏర్పాటుకు తామె వ్యతిరేకం కాదని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు మాత్రమే ప్రతిఘటిస్తామని తెలంగాణ రాష్ట్ర భూనిర్వాసితుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జహీరాబాద్- బీదర్ రోడ్డు, గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద నిమ్జ్ భూనిర్వాసితుల పోరాట కమిటీ జహీరాబాద్ తాలుకా అధ్యక్షుడు రాంచందర్ అధ్యక్షతన 'పంచాయతీ అధికారాలను రద్దు చేసే జీఓ నెం.1044/2017'పై సర్పంచులు, నిమ్జ్ భూనిర్వాసితులు, రైతులు, కూలీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ తాలుకాలోని న్యాల్‌కల్, జహీరాబాద్, ఝరాసంగం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, కూలీలు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో బడాబాబులకు అనుకూలంగా చట్టాలు తీసుకొచ్చి రైతులు, కూలీలకు నష్టం కలిగిస్తే రైతుల పక్షాన కోర్టులో కేసులు వేస్తామన్నారు. ఈ పాటికే రాష్ట్ర వ్యాప్తంగా 160 కేసులు వేశామన్నారు. పంచాయితీల అధికారాలను హరించే 1044 జీఓను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సారవంతమైన భూముల జోలికి పోకుండా పడావు, భీడు భూముల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రైతులు గణేష్ దీక్షితులు, సంగారెడ్డి, తుక్కారెడ్డి, సత్తార్‌లు పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

ఆచార్య ఎన్.జి రంగా వర్సిటీ ఉపకులపతి దామోదరనాయుడు

గుంటూరు, న్యూస్‌టుడే: పత్తిలో కాయ తొలిచే గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదరనాయుడు సూచించారు. గుంటూరు లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ హాలులో పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గులాబీ రంగు పురుగు గురించి రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామని దామోదరనాయుడు తెలిపారు. ఈ పురుగు ఉనికిపై పంట కాలంలో ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు అందజేసి చైతన్యం తీసుకువస్తామని వివరించారు. పత్తి పంట దగ్గరలో బెండ, తుత్తుర బెండ వంటి కలుపు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వెల్లడించారు.

పటాన్‌చెరు

సంక్షేమ పథకాలు నిలిపివేస్తాం

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: శౌచాలయాలు నిర్మించుకుంటేనే ప్రభుత్వం సరఫరా చేసే నిత్యావసర సరకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఐకేపీ సీసీ ఇందిర అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లకుంట తండాలో గ్రామసభ నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, లేకుంటే రేషన్, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు

- క్రమశిక్షణతో చేసిన వారికి బహుమతులు
- డీజేల ఏర్పాటు నిషిద్ధం



మాట్లాడుతున్న డీఎస్పీ సీతారాం


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటేష్

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ సీతారాం అన్నారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలం భానూరు గ్రామం బీడీఎల్ టౌన్‌షిప్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇతరులకు ఇబ్బందులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయాలని, డీజే సౌండ్స్‌తో కాలుష్యానికి కారకులుగా మారవద్దని సూచించారు. ఉత్సవాలు ఉన్నంతలో నిర్వహించుకోవాలని, చందాలు అడుగుతూ ఇతరులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచులు శాంతయ్య, మాజీ సర్పంచి దశరథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అర్బన్: వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పండగలా, ఐకమత్యంగా నిర్వహించుకోవాలని పటాన్‌చెరు డీఎస్పీ సీతారాం అన్నారు. పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ నిర్వాహకులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది ఎన్ని విగ్రహాలు ఉన్నాయో ఈ ఏడాది కూడా అంతే సంఖ్యలో విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు కమిటీగా ఏర్పడి ఎక్కడ ఏర్పాటు చేస్తారో, ఎన్ని రోజులకు నిమజ్జనం చేస్తారో నిర్వాహకులు ఆధార్ నంబర్‌తో పోలీసులకు వివరాలను అందజేయాలని, విగ్రహాల ఏర్పాటుతో ఇబ్బందుల్లేకుండా చూడాలని సూచించారు. మైకులను కేవలం పూజా సమయంలోనే వినియోగించుకోవాలని కోరారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయవద్దని హెచ్చరించారు. పాఠశాలలు, ప్రార్థన మందిరాల వద్ద మండపాలు ఏర్పాటు చేయవద్దన్నారు. విద్యుత్తు కనెక్షన్ కోసం విద్యుత్తు సిబ్బందిని అడిగి తీసుకోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగవన్నారు. మండపాల వద్ద 24గంటలు ఒకరు కాపాలాగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అందరూ ఒకేరోజు వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనంలో క్రమశిక్షణ, అలంకరణ, మండపం ఏర్పాటు చేసినప్పటి నుంచి నిర్వహణ చూసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసనాయుడు, ఎస్సైలు మహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సందీప్, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

జిన్నారం: వినాయక నవరాత్రి ఉత్సవాలు సమన్వయంతో నిర్వహించుకోవాలని జిన్నారం సీఐ వెంకటేశ్ పేర్కొన్నారు. జిన్నారం ఠాణాలో మంగళవారం వినాయక ఉత్సవ నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల్లో మండపాలు ఏర్పాటు చేసుకునే వారు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద, నిమజ్జన సమయంలో అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూజారి రాజు, మంగంపేట సర్పంచి మల్లేష్, వినాయక ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల: గుమ్మడిదలలో ఈ నెల 23వ తేదీన శాంతి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మంగళవారం ఠాణాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గుమ్మడిదల శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఉదయం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు, గ్రామ సర్పంచులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని సూచించారు.

కురుమ సంఘం యువకుల నిరసన


రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న కురుమ సంఘం యువకులు

గుమ్మడిదల: ఊరకుక్కల దాడిలో మూగజీవాలు బలి అవుతున్నాయంటూ కురుమ సంఘం యువకులు, పెద్దలు రోడ్డుపై బైఠాయించారు. మంగళవారం మెదక్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై గుమ్మడిదల వద్ద అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. తరచూ కుక్కల బారిన పడి చేతికి వచ్చిన గొర్రెలు, గొర్రె పిల్లలు, మేకపిల్లలు మృత్యువాత పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీకి ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్‌రెడ్డి, కత్తుల రమేశ్, వెంకటేశ్ కుక్కల బెడదను లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

పరిశుభ్రత తప్పనిసరి



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

రామచంద్రాపురం రూరల్: అపరిశుభ్రంగా ఉండే వాతావరణంతో దోమలు పుట్టుకు వస్తాయని కార్పొరేటర్ అంజయ్యయాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామచంద్రాపురంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత పాటించకపోతే పరిసరాలు ప్రమాదకరంగా మారతాయని, దోమలు పెరిగి ఇంటిల్లిపాదికి రోగాలు పెరిగేటట్టు చేస్తాయని వివరించారు. కార్యక్రమంలో తెరాసవీ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణకాంత్, లక్ష్మణ్‌సింగ్, శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ నూతన కార్యవర్గం


నియామకపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

పటాన్‌చెరు అర్బన్: రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌యాదవ్ అన్నారు. పటాన్‌చెరు ముదిరాజ్ భవన్‌లో జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు హనుమంతయాదగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఎస్సీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నో ఏళ్లుగా జాతీయ పార్టీగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వివరించారు. అనంతరం ఎస్సీ సెల్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ జిల్లా వైస్‌ఛైర్మన్‌గా యాదగిరి, పటాన్‌చెరు కన్వీనర్లుగా పీటర్, లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామయ్య, సంజీవరెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మాలధారుల చండీ హోమం

బొంతపల్లి, గుమ్మడిదల: బొంతపల్లిలో హనుమాన్ మాలధారులు చండీ హోమం నిర్వహించారు. మంగళవారం గోశాలలో రాష్ట్ర భాజపా కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు దంపతులు, హనుమాన్ భక్తులు హోమం నిర్వహించారు. అర్చకులు కిరణ్‌కుమార్‌శర్మ హోమక్రతువును ప్రత్యేకంగా నిర్వహించి, హవనం చేశారు. కార్యక్రమంలో భక్తులు శంకర్, చుక్కయ్య, ఆంజనేయులు, నాగేందర్, విఘ్నేష్, నవీన్, భానుప్రకాష్‌లు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తుల ఊరేగింపు


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


బిల్వపత్రాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు

కానుకుంట, గుమ్మడిదల: కానుకుంట శివాలయంలో శ్రావణమాసం ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించిన భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రుద్రాభిషేకాన్ని అర్చకులు రాముశర్మ పర్యవేక్షణలో చేశారు. అనంతరం పార్వతీ పరమేశ్వర ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పురవీధులలో ప్రత్యేక పల్లకీపై భజనలు, భక్తి పాటలతో ఊరేగించారు. స్థానిక చెరువులో ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించి, అర్చనలు చేశారు. కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వీరభద్రుడి బిల్వపత్రం నిమజ్జనం

బొంతపల్లి, గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు ఘనంగా ముగిశాయి. మంగళవారం వీరభద్రస్వామి ఆలయంలో ఉదయం ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఈవో కృష్ణప్రసాద్, ధర్మకర్తలు సందీప్‌గౌడ్, శ్రీనివాస్, మల్లికార్జున్‌గౌడ్, శంకరప్పలు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారికి శ్రావణమాసంలో సమర్పించిన బిల్వపత్రానికి పూజలు చేసి ప్రత్యేక పల్లకీపై ఆలయ ఆవరణలో ఊరేగించారు. ఆలయ సమీపంలోని వీరన్నచెరువులో బిల్వపత్రాన్ని నిమజ్జనం చేశారు.

చికిత్స పొందుతూ గృహిణి మృతి

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ఆత్మహత్యకు పాల్పడిన గృహిణి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ సతీష్‌రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పెద్దశేరి వీధికి చెందిన పి.తులసి తన భర్త రవితో కలిసి ఐడీఏ బొల్లారంలోని వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 20వ తేదీన భర్త రవి మద్యం తాగి ఇంటికి రాగా, ఆయనతో గొడవ పడి, ఇంట్లో తన చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మంగళవారం మృతి చెందారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎంఎంటీఎస్ సమయాలు



పటాన్‌చెరు అర్బన్ : (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 05.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ.40, దొండకాయ 40, బంగాళదుంప 16, చామదుంప 35, టమాట 50, బెంగళూరువంకాయ 30, వంకాయ 40, తెల్లవంకాయ 40, క్యాబేజి(ఒకటి)20, క్యాలిఫ్లవర్(ఒకటి) 30, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 50, బెండకాయ 30, కాకరకాయ 30, చిక్కుడుకాయ 40, బీరకాయ 30, కీర 30, క్యారెట్ 50, బొబ్బరికాయ 30, బీన్స్ 40, సొరకాయ 15, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(6) రూ.10, మునగకాడలు(3) రూ.20

పటాన్‌చెరు



సమ్మెతో ఇబ్బందులు

పటాన్‌చెరు అర్బన్: బ్యాంకులు నిర్వహించిన ఒక్కరోజు సమ్మెతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకు మినహా మిగతా బ్యాంకులు అన్నీ మూసివేయడంతో ఖాతాదారులు ఇబ్బందులకు లోనయ్యారు. అలాగే ప్రతి రోజు బ్యాంకుతో లావాదేవీలు నిర్వహించే వ్యాపారులు కూడా తమ వ్యాపారాలు సక్రమంగా నిర్వహించలేకపోయామని వాపోయారు.

'పర్యావరణ పరిరక్షణకు కలిసి నడుద్దాం'


అవగాహన కల్పించేందుకు వెళ్తున్న ఎస్‌పీఎఫ్ దళ సభ్యులు, విద్యార్థులు


మట్టి వినాయకులతో విద్యార్థులు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే : అమీన్‌పూర్ పెద్ద చెరువును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరం కలిసి నడుద్దామని ఎస్‌పీఎఫ్ కమాండెంటు అన్వర్‌బాషా పిలుపునిచ్చారు. మంగళవారం అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో వివిధ కాలనీలో లేక్ కమాండోస్‌తో కలిసి మట్టి వినాయకులపై ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమీన్‌పూర్ చెరువులో ఎలాంటి కలుషితాలు కలవకుండా పోరాడుతున్నామని, ఎగువ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల నుంచి కూడా కాలుష్య జలాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. కలిసికట్టుగా ఉండి చెరువు నీటిని బాగుచేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎఫ్ కమాండెంటు శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపల్ దేవిదాసు, సహాయ కమాండెంట్లు మహబూబ్ బాషా, జంగయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల తయారీ

ఐడీఏ బొల్లారం, జిన్నారం, న్యూస్‌టుడే: మండలంలోని ఐడీఏ బొల్లారం ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులను విద్యార్థులు సిద్ధం చేస్తున్నారు. మంగళవారం గైడ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో రకరకాల మట్టి వినాయకులను 6వ తరగతి విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేశారు. ప్రధానోపాధ్యాయుడు మాణిక్‌రెడ్డి విద్యార్థులకు సూచనలు చేస్తూ ప్రోత్సహించారు.

చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి


చెరువు వద్ద నిరసన తెలుపుతున్న భాజపా నాయకులు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: చెరువుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భాజపా మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి అన్నారు. ఈ మేరకు రామచంద్రాపురం రాయసముద్రం చెరువు వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఉపకమిషనర్ భోజరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మినీ ట్యాంకుబండ్‌గా అభివృద్ధి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని రూ.కోటి పైచిలుకు నిధులు మంజూరయ్యాయని, ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం నేటికీ పూర్తవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు నందారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు గీత, అన్నపూర్ణ, భిక్షపతి, రాములుయాదవ్, మల్లేష్, సరస్వతి, అనూష, పద్మావతి, రాజు, మురళీకృష్ణ, రవికాంత్‌రెడ్డి, శంకర్, రవినాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న టీకాలు


చెట్లపోతారంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కానుకుంట, గుమ్మడిదల: మండలంలోని కానుకుంట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేశారు. సూపర్‌వైజర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు టీకాలు వేసేందుకు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శోభ, స్వరూప, అంగన్‌వాడీ కార్యకర్త భూలక్ష్మీ పాల్గొన్నారు.

జిన్నారం: మండలంలోని చెట్లపోతారం, ఐడీఏ బొల్లారం, జిన్నారం పరిధిలో పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణ కోసం టీకాల వేశారు. టీకాతో ఎలాంటి హాని జరగదని చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి


ఈత మొక్కలు నాటుతున్న అధికారులు

గుమ్మడిదల: గీత కార్మికులు మొక్కలు నాటేందుకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆబ్కారీ శాఖ సహాయ సూపరింటెండెంట్ జానయ్య తెలిపారు. గుమ్మడిదల గ్రామ పరిధిలో ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఆయన ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం గీత కార్మికుల సంఘాలకు మొక్కలు పెంచడానికి స్థలం కేటాయిస్తుందన్నారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవడానికి రాయితీపై బోర్‌ను సైతం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. పటాన్‌చెరు ఆబ్కారీ శాఖ సీఐ సీతారాంరెడ్డి, ఎస్సై రాజ్యలక్ష్మి, గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు అర్బన్: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామానికి చెందిన బాసయ్యకు చెందిన రూ.27వేల సీఎం సహాయనిధి చెక్కును ఆయన బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం అన్నివర్గాల వారిని ఆదుకుంటుందని వివరించారు.

వెంకట్రాంరెడ్డి సేవలు చిరస్మరణీయం


వెంకట్రాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

గుమ్మడిదల: కొత్వాల్ వెంకట్రాంరెడ్డి జయంతిని గుమ్మడిదలలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ రైతు సంఘం భవనం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు సమాఖ్య రాష్ట్ర ప్రతినిధి మంద బలరాంరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచి ఇందెల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతినిధులు మద్దుల బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల రెడ్డి సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు బాగుకోసం పాదయాత్ర


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్

అమీన్‌పూర్: బీరంగూడ కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకు రోడ్డును బాగుచేయాలని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బీరంగూడలో విలేకరులతో మాట్లాడుతూ... వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మండలంలో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ రోడ్డును బాగుచేయాలని ఈ ప్రాంత ప్రజలు నిత్యం కోరుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. ప్రభుత్వం అలసత్వానికి భాజపా ఆధ్వర్యంలో బుధవారం బీరంగూడ కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకు పాదయాత్ర చేస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

బొల్లారంలో సరిహద్దుల గుర్తింపు


బొల్లారంలో పోలింగ్ సరిహద్దులు గుర్తిస్తున్న అధికారులు

జిన్నారం: ఐడీఏ బొల్లారంలో పోలింగ్ కేంద్రాల పరిధి ప్రక్రియను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. మంగళవారం బొల్లారంలోని వీధులలో పర్యటించి ఏ ఏ పోలింగ్ కేంద్రాలలో ఏ ఏ వీధులు ఉండాలనే విషయాన్ని ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ శివకుమార్ సర్వే చేశారు. బొల్లారం పరిధిలోని 28 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు సమీపంలోని కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


జోగిందర్ పాల్‌సింగ్

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యమైన ఘటన అమీన్‌పూర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం... జోగిందర్‌పాల్ సింగ్ అనే వ్యక్తి శ్రీకృష్ణదేవరాయ కాలనీలో నివాసముంటూ ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఎల్‌బీనగర్ కోర్టుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. జోగిందర్ భార్య హర్మీందర్‌కౌర్ బంధువులు, తెలిసిన వారి ఇంటివద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. జోగిందర్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన


నిరాహార దీక్షలో కార్మికులు

రామచంద్రాపురం రూరల్: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ మేరకు రామచంద్రాపురం భెల్ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, మహిళా కండక్టర్‌లకు రాత్రి తొమ్మిది గంటల వరకే విధులు ఉండేలా చూడాలని కోరారు. ఉద్యోగి తల్లిదండ్రులకు ఆస్పత్రిలో చికిత్సలు పొందడానికి అవకాశం కల్పించాలన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ


పరిశీలిస్తున్న డీఈఓ విజయకుమారి

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: చిన్నారుల భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీఈఓ విజయకుమారి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులతో బోర్డుపై అక్షరాలు రాయించారు. బోధనకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో పరిసరాల శుభ్రత గురించి ప్రధానోపాధ్యాయుడు పోచయ్యను అడిగి తెలుసుకున్నారు.

ఒకటిన్నర కి.మీ.లు... 85 గుంతలు!

● దుస్థితిలో అకోలా-నాందేడ్ రహదారి ● అడుగడుగునా గుంతలతో ప్రయాణం నరకం


అన్నసాగర్ చెరువు కట్టపై ఏర్పడిన గుంతలు


అన్నసాగర్ చెరువుకట్ట దిగువ భాగంలో

సంగారెడ్డి, నారాయణఖేడ్, మెదక్ వైపు అకోలా-నాందేడ్ 161వ జాతీయ రహదారిపై చాలాచోట్ల ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. కంకర తేలి గుంతలు పడడం.. దీనికి తోడు వర్షాలు తోడవడంతో గుంతల్లో నీరు నిలిచింది. ఫలితంగా భారీ వాహనాల రాకపోకలతో అవి పెద్దవిగా మారుతున్నాయి. వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై న్యూస్‌టుడే కథనం...

న్యూస్‌టుడే, జోగిపేట టౌన్

అందోలు మండలం అన్నసాగర్ చెరువు కట్టపై సుమారు కిలోమీటరు పొడవునా ఏకంగా 85 గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం వందల సంఖ్యలో బస్సులు, ఇసుక లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతల కారణంగా వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండున్న సంవత్సరాల క్రితం ఓ ఉపాధ్యాయుడు ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతూ దానంపల్లి గ్రామగేటు సమీపంలో గుంతల కారణంగా అదుపుతప్పి పడి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. గతంలో ఈ రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడ్డారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరించారంటూ వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారుల అధికారులు స్పందించి గుంతలమయంగా ఉన్న రహదారులకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయాన్ని జాతీయ రహదారి జేఈఈ రామకృష్ణ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా... తారుతో గుంతలను వెంటనే పూడ్చి వేస్తామని, ప్రస్తుతం పట్టణంలోని రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశామని తెలిపారు.

స్వచ్ఛందంగా ప్రమాద సూచిక: అందోలు వసతి గృహం సమీపంలో ఇటీవల పెట్రోల్ పంప్ ఎదుట అకోలా-నాందేడ్ 161వ జాతీయ రహదారిపై గుంత ఏర్పడింది. పక్కనే దాబాలో పనిచేస్తున్న పండరీ ప్రమాదకరమని భావించి ఎరుపు వస్త్రంతో సూచికను ఏర్పాటు చేశాడు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడడంతో అతను సూచికను ఏర్పాటు చేశానని తెలిపారు.


సూచికను ఏర్పాటు చేస్తున్న పండరీ

నాణ్యమైన సేవలకు ఈ-లెర్నింగ్


మాట్లాడుతున్న సంయుక్త పాలనాధికారి


పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి, ఉద్యోగుల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామం ఆర్ఆర్ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంఈఓలు, తహసీల్దార్లు, అటవీశాఖ అధికారులకు ఈ-లెర్నింగ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికి ఈ-లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిలో 15 రకాల అంశాలపై పాఠ్యాంశాలు ఉంటాయని వివరించారు. వీటిపై మూడు రోజుల పాటు అవగాహన కలిగిస్తామని, 60 రోజుల్లో 15 రకాల అంశాలను చదివి పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని సూచించారు. చివరలో అంతర్జాలంలో పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి గుర్తింపుపత్రం అంతర్జాలం ద్వారా వస్తుందని, 15రకాల అంశాల్లో మనిషిగా పరివర్తన తెచ్చుకొని మారాల్సి ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

రూ.170 కోట్లతో చెరువులకు మరమ్మతులు


పనులను పరిశీలిస్తున్న నీటి పారుదల శాఖ ఎస్ఈ పద్మారావు

రాయికోడ్: ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడో విడత మిషన్ కాకతీయ పథకం కింద రూ.170 కోట్లతో 1170 చెరువులకు మరమ్మతు పనులను చేపడుతున్నామని నీటి పారుదల శాఖ ఎస్ఈ పద్మారావు పేర్కొన్నారు. మంగళవారం ఔరంగనగర్ (న్యూట్యాంక్), సింగీతం (హన్మండ్లవాగు), జంబ్గి(కె) (మత్తడి) చెరువుల్లో చేపడుతున్న పనుల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుత్తేదారులు చెరువు మరమ్మతు పనులు నాణ్యంగా చేపట్టాలని, పనులు నాసిరకంగా చేపడితే బిల్లుల్లో కోత విధిస్తామని హెచ్చరించారు. భారీ వర్షాలు కురవకముందే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. పలుచోట్ల చెరువు కట్టలకు పగుళ్లు ఏర్పడటం పట్ల సదరు గుత్తేదారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట నీటిపారుదలశాఖ డీఈ ఉదయ్‌భాస్కర్, ఏఈ జానకీరాం, ఎంపీటీసీ విఠల్, వర్క్ఇన్‌స్పెక్టర్ నవాజ్ ఉన్నారు.

గంజిమైదానంలో భారీ వినాయకుడు



గంజిమైదానంలో ఏర్పాటు చేయనున్న 20 అడుగుల మట్టి గణపతి

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ : సంగారెడ్డి పట్టణంలో భారీ తొలి మట్టి గణపతి విగ్రహం రూపుదిద్దుకుంటుంది. ఈ నెల 25న వినాయక చవితి సందర్భంగా వివేకానంద యువజన సంఘం ఆధర్యంలో గంజిమైదానంలో ఏర్పాటు చేయనున్న మండపంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ఏడాది రంగులతో ఇక్కడ భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే వారు. ఈ ఏడాది మాత్రం ఇందుకు బిన్నంగా మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించారు. ఈ మేరకు గత 15 రోజులుగా కోలకత్తా నుంచి కళాకారులను రప్పించి 20 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు.

పీఆర్‌టీయూ ఆత్మవిశ్వాసంతో పని చేస్తుంది

జోగిపేట: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ సంఘం ఆత్మవిశ్వాసంతో పని చేస్తుందని ఉపాధ్యాయ సంఘం మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జోగిపేటలోని శ్రీరామ కల్యాణ మండపంలో పీఆర్టీయూ అందోలు మండలశాఖ ఆధ్వర్యంలో మండలశాఖ అధ్యక్షుడు ఏ మాణయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ... పీఆర్టీయూ సంఘం 32 ఏళ్లుగా నాకు వెన్నుదన్నుగా నిలిచిందని, అందుకు ప్రతిఫలంగానే వారికి సంబంధించిన అనేక సమస్యలపై పోరాడిన ఘనత మాకే దక్కిందన్నారు. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా 12 మంది ముఖ్యమంత్రులతో కలిసి పనిచేశానన్నారు. 1998లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఫైల్ పైన సంతకం చేయించిన ఘనత మాకే దక్కిందన్నారు. ప్రస్తుతం ఏకీకృత సర్వీసు రూల్స్‌కు సంబంధించి ప్రభుత్వ ఉపాధ్యాయులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా కోర్టు కేవలం స్టేటస్ కోను మాత్రమే ఇచ్చిందన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌ను ఎలాంటి విఘాతాలు లేకుండా సాధిస్తామన్న నమ్మకం మాకుందన్నారు. దీనిని సాధిస్తే ఎంతో మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వస్తాయన్నారు. దీంతో పాటు త్వరలో కొత్త పీఆర్సీని ప్రభుత్వం ద్వారా సాధించి తీరుతామన్నారు. త్వరలో పీఆర్టీయూ సంఘం ద్వారా రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆహ్వానించనున్నాయని పేర్కొన్నారు. అంతకు ముందు అందోలు మండల శాఖ ద్వారా చేపట్టిన పలు అంశాలను ఆ సంఘం అధ్యక్షుడు మాణయ్య ప్రసంగం ద్వారా వివరించారు. వార్షిక బడ్జెట్ విషయాన్ని మండలశాఖ ప్రధాన కార్యదర్శి నరోత్తం సభలో చదివి వినిపించారు. సమావేశంలో ఏఎంసీ అధ్యక్షుడు డీబీ నాగభూషణం, పీఆర్టీయూ సంఘం మాసపత్రిక సంపాదకుడు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ పాటిల్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎం మోహన్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, కృష్ణ, మధు, సంతోష్, వీబీ శ్రీనివాస్, మదన్‌గోపాల్, సంగాగౌడ్, గోపాల్, అనిల్, దామోదర్, నాగేశ్వర్‌రావు, భిక్షపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో కుమారుడికి గాయాలు

కోలుకోలేడన్న బెంగతో తండ్రి మృతి

మాచాపూర్ (చిన్నకోడూరు): రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుమారుడు కోలుకోలేడన్న బెంగతో గుండెపోటుకు గురై తండ్రి మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధి మాచాపూర్‌నకు చెందిన 15 మంది విద్యార్థులు ఈ నెల 17న ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలకు ఆటోలో వెళుతున్నారు. రామునిపట్ల శివారులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో విద్యార్థి జెరిపోతుల అజయ్ (14) తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న కుమారుడితో పాటు తండ్రి ప్రకాశ్ (45) అక్కడే ఉన్నాడు. కుమారుడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసిన తండ్రి ఇక అతను కోలుకునే పరిస్థితి లేదన్న బెంగతో మంగళవారం ఉదయం గుండెపోటుకు గురై ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం మృతదేహాన్ని మాచాపూర్ గ్రామానికి తరలించారు. విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం పంపగా ఏఎంసీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, తెరాస మండల శాఖ అధ్యక్షుడు కనకరాజు, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేశారు. ప్రకాశ్‌కు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తూ..



మృతుడు ప్రకాశ్ (పాతచిత్రం)

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న బాబూమోహన్

చీర్యాల(కీసర): భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న చీర్యాల శ్రీలక్ష్మీనరసింహస్వామిని సినీ నటుడు, ఆందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్ దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన బాబుమోహన్‌కు ఛైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ దేవస్థాన సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని స్వామివారికి స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. అనంతరం మహా మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ప్రాకార మండపం, రాజగోపురాలను బాబుమోహన్ పరిశీలించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేపడుతున్న నిర్మాణాలను చూసి ఆయన ఛైర్మన్‌ను అభినందించారు.



పూజల్లో పాల్గొన్న బాబుమోహన్

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

సిద్దిపేట అర్బన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేటలో సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శులుగా మధు, హరీశ్, ఉపాధ్యక్షులుగా పవన్, తిరుపతి, కోశాధికారిగా హజారోద్దీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణ నిమిత్తం విద్యార్థుల ఎంపిక ప్రక్రియను మంగళవారం చేపట్టారు. కరీంనగర్ బెటాలియన్‌కు సంబంధించిన ఏవో, లెఫ్టినెంట్ కల్నల్ ఉమాశంకర్, సుబేదార్ మేజర్ పురుషోత్తం, హవల్దార్ స్టిన్ క్లైస్ట్, కేఎన్ పేటియో, ఎన్‌సీసీ అధికారులు భవాని, శ్రీనివాస్‌లు కళాశాల మైదానంలో ఎంపిక చేశారు. సుమారు 200 మంది విద్యార్థినుల్లో 50 మందిని శిక్షణకు అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు వారి భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు, నైపుణ్యాలు, దేహ దారుఢ్యం, సామర్థ్యం తదితర అంశాల్లో పరీక్షించారు. ఆర్మీ ఉద్యోగులు అరుణ్ పాటిల్, కేఎన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 90 మంది విద్యార్థులను తుదిగా ఎంపిక చేశారు.



ఎంపిక చేపడుతున్న కరీంనగర్ బెటాలియన్ అధికారులు

అమాయకుడితో ఆడుకున్నారు!

(మొదటిపేజీ తరువాయి) కలిసి తమ గోడును వినిపించుకున్నారు. నాటి నుంచి నేటి వరకు న్యాయం చేయాలని తొమ్మిదేళ్లుగా కనిపించిన ప్రతి అధికారికీ మొరపెట్టుకుంటున్నారు. తమ చేతుల్లో ఏమీ లేదని అధికారులు తేల్చేశారు. వాస్తవానికి నిబంధనల మేరకు అందరి భూములూ వెనక్కి తీసుకోలేదు. కేవలం ఈ కుటుంబానికి ఇచ్చిన అయిదు ఎకరాలతోపాటు ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింహులుకు ఇచ్చిన 1.20 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో పేర్కొన్నారు. తాజా పహాణీల్లో వీరికి కేటాయించిన సర్వే సంఖ్యల వద్ద ఇండ్ల స్థలాలు అని నమోదు చేశారు. మిగతా 21 మంది పేర్లన్నీ యథాతథంగా తాజా పహాణీల్లోనూ కొనసాగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వారి ఆధీనంలోనే ఈ భూములున్నాయి. కేవలం తాము ప్రశ్నించలేమనే కారణంతోనే అధికారులు ఇలా తమతో ఒకలా... ఇతరుల విషయంలో మరోలా వ్యవహరించారని చలపతి కుటుంబసభ్యులు ఆవేదగా చెబుతున్నారు. ఇన్నాళ్లూ భూమి వస్తుందనే ఆశతోనే ఉన్న వారు చలపతి మరణంతో భోరున విలపిస్తున్నారు.

కలవర పరచిన తాజా పరిణామాలు

2014 డిసెంబరులో బాధితులకు చెందిన ఈ అయిదెకరాల్లో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి చలపతి కుటుంబీకుల్లో ఆందోళన మరింత పెరిగింది. అందరిలాగే తమ పేర్లనూ పహాణీల్లో కొనసాగించాలని కోరినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో పొలం వద్ద నిర్మించుకున్న చిన్న ఇంటి వద్దనే దారి పక్కన పండ్లు విక్రయించుా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న చలపతి ఇకపై ఈ ఇల్లూ ఉండదనే ఆందోళనతో మనోవేదనకు గురయ్యాడని కుటుంబ సభ్యులు, స్నేహితులు చెబుతుండటం గమనార్హం. ఇటీవల ఈ భూమిని చదును చేస్తుండటంతో మళ్లీ ఈనెల 21న కలెక్టర్‌ను కలిసి న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. పురుగుల మందు తాగి కలెక్టరేట్‌కు వచ్చాడు. చికిత్స అందడంలో ఆలస్యం కావడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇదే భూమి విషయంలో మనస్తాపానికి గురై చలపతి అన్న సైతం 2007 సంవత్సరంలో మృతిచెందినట్లు అతడి మిత్రులు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు.



జిన్నారం మండలం
ఖాజీపల్లి పారిశ్రామికవాడ

నినాదం... నిత్య చైతన్యం!

పరిశ్రమల్లో కొత్త విధానం అమలు ● గోడలపై రాతలతో అవగాహన

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు, పని చేసే ప్రతినిధులకు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోనే ఎక్కువ పరిశ్రమలు, కార్మికులు ఉన్న ప్రాంతం అయినందున సర్కారు, పలు పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల భద్రతతోపాటు... పర్యావరణం, విద్యుత్తు పొదుపు వంటి విషయాల్లో అవగాహనకు అనేక రకాలైన ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. ఇవీ వివరాలు...



విద్యుత్తు పొదుపుపై...

న్యూస్‌టుడే, జిన్నారం

పరిశ్రమల్లో పని చేసే ప్రతి కార్మికుడు, ప్రతినిధి ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడ చిన్నపాటి నిర్లక్ష్యం చోటు చేసుకున్నా తన, తోటి వారి ప్రాణాలతో పాటు పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగుతుంది. దీన్ని పరిష్కరించడంలో భాగంగా యాజమాన్యాలు చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. గోడలపై నినాదాలు రాయటం, చిత్రాలు వేసి కుటుంబాలు గుర్తుకు వచ్చేలా చేయటం లాంటి ప్రయత్నాలు మొదలు పెట్టాయి. అంతే కాదు... చిన్న ప్రమాదాలు జరిగితే ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో చిత్రమాలికలు వేస్తున్నారు. కేవలం భద్రత విషయంలోనే కాకుండా పర్యావరణానికి, విద్యుత్తు పొదుపునకు పలు నినాదాల్ని ఆసక్తి కల్గించే విధంగా ఏర్పాటు చేస్తున్నాయి. పరిశ్రమలోకి ప్రవేశించే ప్రాంతంలో మొదలు అన్ని ప్రాంతాల్లో ఏదో ఒక నినాదం కనిపిస్తుంది. ఇక్కడ మరో కీలక అంశం ఏమంటే... ఈ నినాదాలను కూడా పరిశ్రమల్లో పని చేసే కార్మికులే రాసుకొంటారు. ఉత్తమ నినాదాలను యాజమాన్యాలు ప్రోత్సహించి సన్మానాలు చేస్తారు. కర్మాగారాల తనిఖీ శాఖ ద్వారా కూడా ప్రశంసలు అందేలా చేస్తారు. ఈ నినాదాల్లో ముఖ్యంగా ఏఏ బ్లాకుల్లో ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయో సంబంధిత యాజమాన్యానికి తెలుసు. రసాయన పరిశ్రమల్లో ఛార్జింగ్ ప్రక్రియ, చర్యకు ప్రతి చర్య, పేలుడు రాకుండా చేయటం, వచ్చినా ప్రత్యామ్నాయాల ద్వారా నియంత్రణ, కార్మికులకు గాయాలు కాకుండా జాగ్రత్తలు వంటివి నేర్పిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా శిక్షణ కూడా ఇస్తున్నారు. ఏమౌతుందిలే అనే నిర్లక్ష్యమే పరిశ్రమకు నష్టం తెచ్చి పెడుతుంది. రసాయన పరిశ్రమల్లో అయితే సున్నితమైన బ్లాకుల్లో కొత్త వారిని నియమించటం, విధులు ముగించుకునే సమయంలో హడావుడి చేయటం, కెమిస్ట్‌ల పర్యవేక్షణ లేకపోవటం, మద్యం తాగి విధులు నిర్వహించటం, కొత్త ఉత్పత్తులు చేసినప్పుడు దానిపై అవగాహన రాహిత్యం, పని చేసే కార్మికుల మధ్య సమన్వయం లేకపోవటం వంటి సమయాల్లోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ సమస్యలు పరిష్కారం చేయడానికి పరిశ్రమల్లోని అన్ని గోడలపై వినూత్న పద్ధతిలో నినాదాలు, ప్రచారాలు చేస్తూ... కార్మికుల్ని, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

అప్రమత్తత కీలకం

–శేఖర్, పరిశ్రమ సీనియర్ మేనేజరు

పరిశ్రమల్లో భద్రతా విషయంలో ప్రత్యేక కన్సల్టెన్సీలు అనేక రకాలుగా పర్యవేక్షణ చేస్తాయి. దీనికి తోడు అధికారులు పలు సూచనలు చేస్తారు. సీనియర్ కార్మికులు అనేక రకాలుగా భద్రతా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందిస్తారు. ఈ క్రమంలో ప్రతి చోటా భద్రతా పరమైన అంశాలు గుర్తుండటానికి ఏర్పాట్లు చేస్తున్నాం. గోడలపై నినాదాలు రాస్తున్నాం. ఈ ప్రక్రియ గతానికి ఇప్పటికీ ఎంతో మారింది.


భద్రతకు అత్యంత ప్రాధాన్యం

–లక్ష్మీ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్

పరిశ్రమల్లో భద్రతా చర్యలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుంది. అనేక సూచనలు సలహాలు ఇస్తుంటాం. యాజమాన్యాలు చేసే చైతన్య కార్యక్రమాలు అన్నీ చాలా వరకూ మా శాఖ నుంచి వచ్చేవే. పరిశ్రమల్లో భద్రత బాగుంటే కార్మికులు బాగుంటారు. వారు బాగుంటే పరిశ్రమ అభివృద్ధి పథంలో నడుస్తుంది. ఆ దిశగా మార్పులు చోటుచేసుకున్నాయి.



భద్రతపై అవగాహన కల్పించేలా గోడలపై రాసిన నినాదాలు..



బ్యాటరీతో నడిచే కారు డిజైన్

విద్యార్థులు రూపొందించిన రోబో

యువ పంతం.. ఆవిష్కరణల మంత్రం!

● చదువుతోపాటు యంత్రాల సృష్టి
● ఇంజినీరింగ్ విద్యార్థుల వినూత్న కృషి

న్యూస్‌టుడే, పటాన్‌చెరు

యంత్రవిద్య (ఇంజినీరింగ్) విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో సామాజికంగా ప్రయోజనం చేకూరే అంశాలపై దృష్టి పెట్టారు. సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలగని రీతిలో పలు యంత్రాల్ని కనుగొంటున్నారు. అంతే కాదు.. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలపై కథనం..

ఎన్నో ఆవిష్కరణలు..

● కేంద్రప్రభుత్వం రాబోయే రోజుల్లో పెట్రోలు, డీజిల్ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బ్యాటరీలను వినియోగించాలనే ప్రతిపాదనలు చేస్తున్న తరుణంలో ఓ ప్రముఖ పరిశ్రమ జిల్లాలోని యంత్ర కళాశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రాజెక్టులు అప్పగించింది. ప్రస్తుతం విద్యార్థులు ఈ ప్రయత్నాలలో నిమగ్నమయ్యారు.

● ఐదు గంటల పాటు ఛార్జింగ్ చేస్తే 110 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసే వాహనాలను రూపొందించాలని సంకల్పించారు. అందులో భాగంగా ఒక సీటుతో కూడిన కారును గీతం విశ్వవిద్యాలయంలో తయారు చేస్తున్నారు. ఇది గంటకు 55 కిలోమీటర్ల వేగంతో నడిచేలా ప్రయోగాలలో సఫలమయ్యారు. ప్రస్తుతం దాన్ని ప్రత్యక్షంగా తయారుచేయడంలో నిమగ్నమయ్యారు.



యువతిని పోలిన రోబో

● మరో ఆవిష్కరణలో భాగంగా ఎపిక్ సైకిల్‌ను తొమ్మిది మంది సభ్యులు బృందంగా ఏర్పడి తయారుచేశారు. ఇందులో నలుగురు కూర్చుని ప్రయాణం చేసేలా సిద్ధం చేశారు. ఇటీవలే పంజాబ్‌లో నిర్వహించిన ప్రదర్శనలో ప్రదర్శించారు. రాళ్లు రప్పల మధ్య నుంచి నిర్ణయించిన సమయంలోపు ప్రధాన ప్రాంతానికి చేరుకునేటట్లు రూపొందించిన పోటీల్లో ఉంచారు. దేశవ్యాప్తంగా 130 కళాశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో.. ఎపిక్ సైకిల్‌కు 71వ స్థానం దక్కింది.

● మెకానికల్, కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థులు రోబోలు తయారు చేస్తున్నారు. నగరాల్లో ప్రశ్నార్థకంగా మారిన ప్రజల భద్రత సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. రక్షణకు కావాల్సిన రీతిలో రోబోలు తయారుచేశారు. ఈ రోబోలు షాపింగ్‌మాల్స్, హోటల్స్‌లో పనిచేసేందుకు వీలుగా సిద్ధం చేశారు.

● నిత్య జీవితంలో ఉపయోగపడే విధంగా ఇంట్లోని స్విచ్ బోర్డులు పూర్తిగా చరవాణి సాయంతో పనిచేసేలా పరిశోధన చేశారు. స్విచ్ బోర్డులకు సెన్సార్ పరికరాన్ని అమర్చారు. దాన్ని సిమ్ కార్డుకు అనుసంధానం చేశారు. వీటిని ఇంట్లో రూటర్‌కు అనుసంధానం చేశారు. ఫలితంగా అంతర్జాలం ద్వారా ఎక్కడి నుంచైనా లైట్లు, ఫ్యాన్‌లు ఆన్, ఆఫ్ చేయవచ్చు.

● క్రీడల్లో వినియోగించే బుగాటీ కారును 20 మంది విద్యార్థులు కలిసి తయారుచేశారు. ఇది పూర్తిగా సౌరశక్తితో నడిచేటట్లు తయారు చేశారు. దీన్ని ఇటీవలే కార్ల పోటీల్లోనూ ఉంచారు.



నాలుగు చక్రాల మోటారుసైకిల్



ఎపిక్ సైకిల్ ఇదే..

పర్యావరణానికి హాని కలగని బ్యాటరీలనే ఇందులో వినియోగించడం విశేషం.

● అన్నిరకాల ఎత్తుపల్లాల్లో ప్రయాణం చేసేలా ఒక వాహనాన్ని మెకానికల్ ఇంజినీరింగ్‌కు చెందిన 28 మంది విద్యార్థులు తయారుచేశారు. ఈ వాహనానికి ఐదు గేర్లు, మూడు బ్రేకులు అమర్చారు. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న సైన్యానికి ఉపకరించేలా చేసిన ప్రయత్నమిది.



బుగాటీ

కొత్త రోబోలతో భద్రత

– వెంకటసాయి, మెకానికల్ విద్యార్థి



కళాశాలల్లో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టాం. భద్రతా పరమైన అంశాలకు ఎక్కువ దృష్టి పెట్టాం. సిబ్బంది నిర్వహించే అన్ని రకాల విధులు రోబో నిర్వహించేటట్లు పరిశోధనలు చేశాం. ఇలాంటి మరిన్ని రోబోలు తయారు చేయడానికి ప్రయత్నం ఊపందుకుంది.

బ్యాటరీతో నడిచే కారు తయారీ

– నాగసాయి అఖిల్, మెకానికల్ విభాగం



కొత్తగా ఈబాహ అనే కారును రాబోయే తరానికి ప్రయోజనకరంగా ఉండేటట్లు రూపకల్పన చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో 25 మంది అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. పర్యావరణానికి హానికలగని రీతిలో.. భావితరాల వారికి ప్రయోజనం చేకూరే వాహనం తయారు చేస్తున్నాం.

ప్రత్యేక కీబోర్డు రూపకల్పన

– నీరజ్, సీఎస్ఈ విద్యార్థి



కళ్ల లేని వారు కంప్యూటర్ వినియోగించడానికి వీలుగా ప్రత్యేకంగా కీబోర్డు తయారు చేయాలని తలపెట్టాం. పరిశోధన విజయవంతమయ్యే అవకాశం ఉంది. చదువుతూ పరిశోధనలు చేయడం ఎన్నో రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయి. మా చదువులు పూర్తయిన తరువాత ఎటువంటి ప్రాజెక్టులు చేశారో చెప్పాలంటే ఏదో ఒకటి చేసి ఉండాలి. అందుకే ఆసక్తిగా ప్రాజెక్టులు చేస్తున్నాం.

వినూత్న వాహనం సిద్ధం

– శ్రీవాస్, మెకానికల్ విభాగం విద్యార్థి



ఐదు గంటల పాటు బ్యాటరీని ఛార్జింగ్ చేస్తే కారు 110 కిలోమీటర్ల ప్రయాణం చేయాలన్న సంకల్పంతో పరిశోధనలు చేస్తున్నాం. బ్యాటరీతో నడిచే వాహనాల విషయంలో బ్యాటరీ అయిపోతే అక్కడే ఆగిపోవాలి కదా.. మేం తయారు చేసే వాహనాలు అలా ఆగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే అంశంపై దేశవ్యాప్తంగా 130 కళాశాలల వారితో పరిశోధనలు చేయిస్తున్నారు.

కష్టాల్లో ఉన్నా.. కరాటేలో మెరుపు

న్యూస్‌టుడే, అమీన్‌పూర్

ఓ బైక్ మెకానిక్ కుమారుడు కరాటేలో రాణిస్తున్నాడు. దేశవిదేశాల్లో జరుగుతున్న పోటీల్లో పాల్గొని పథకాలను సాధిస్తున్నాడు. పేద కుటుంబమైనా కుమారుడి ప్రతిభను చూసి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. దాతల సహకారంతో దుబాయ్ టోర్నమెంటులోనూ ఇటీవల విజేతగా నిలిచాడు. అతనే శివ అఖిల్‌కుమార్. కష్టాలల్లోనూ.. పతకాల్ని దక్కించుకుంటూ.. పలువురికి స్ఫూర్తిని రగిలిస్తున్నాడు.

ఆ మాటలు.. భెల్ న్యూ ఎంఐజీ మ్యాక్స్ సొసైటీ కాలనీలో నివాసం ఉండే శివ మల్లేశ్, నాగలక్ష్మిల కుమారుడు శివ అఖిల్ కుమార్ ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మూడేళ్ల క్రితం మ్యాక్స్ సొసైటీ కాలనీలో బుడాకాన్ కరాటే మాస్టర్ నటరాజ్ ఆధ్వర్యంలో వేసవి శిబిరాన్ని నిర్వహించారు. అది గమనించిన మల్లేశ్ తన కుమారుడుని చేర్పించాడు. వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి అప్పటి ఉమ్మడి జిల్లా ఎస్పీ సుమతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆ కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు అఖిల్‌కుమార్‌లో బలంగా నాటుకు పోయాయి. కరాటేతో ధైర్య సాహసాలు, పేరుప్రతిష్ఠలతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పడంతో కరాటేపై మక్కువ ఏర్పడింది. అప్పటి నుంచి ప్రతి రోజు ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి కరాటే తరగతులకు హాజరవుతున్నాడు. అఖిల్ ప్రతిభను గమనించిన మాస్టర్ నటరాజ్ చిన్న చిన్న టోర్నమెంట్‌లకు తీసుకెళ్లాడు. ఆ టోర్నమెంటుల్లో అఖిల్ ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. రాష్ట్ర, జాతీయ టోర్నమెంటుల్లో కూడా అఖిల్ రాణిస్తున్నాడు. వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచాడు. ఆంధ్రప్రదేశ్, గోవా, ముంబాయిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. ఈ ఏడాది మే నెలలో దుబాయిలో జరిగిన ఎఫ్ఎస్‌కేఏ ప్రపంచ కప్ పోటీల్లో 22ఏళ్ల గ్రూప్‌లో తొమ్మిది మందితో తలపడి ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్ దేశానికి చెందిన ప్రత్యర్థిపై విజయం సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు.

గర్వంగా ఉంది: మల్లేశ్, నాగలక్ష్మి, అఖిల్ కుమార్ తల్లిదండ్రులు

మా కుమారుడు కరాటేలో రాణించడం ఎంతో సంతోషంగా ఉంది. బైక్ మెకానిక్‌గా ఉన్న మాకు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. అయినా ప్రోత్సహిస్తున్నాం. మా వాడిలో కరాటేతో పాటు క్రమశిక్షణ కూడా పెరిగింది. ఉదయం అందరి కంటే ముందుగానే నిద్రలేచి కరాటే తరగతులకు వెళ్తున్నాడు.



తల్లిదండ్రులు మల్లేశ్, నాగలక్ష్మిలతో

దేశసేవ చేస్తా: శివ అఖిల్‌కుమార్

భవిష్యత్‌లో దేశ రక్షణ దళంలో చేరి దేశానికి సేవలందించాలని నా లక్ష్యం. అందుకోసం ఇప్పటి నుంచే కష్టపడతాను. జిల్లా ఎస్పీ సుమతి మాటాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. దాంతో మాస్టర్ నటరాజ్ సహకారంతో కరాటేలో రాణించగలుగుతున్నాను.



కాలనీల్లో పర్యటిస్తున్న బృందం సభ్యులు


మేము సైతం..!

మట్టి వినాయకుడిపై ప్రచారం ● ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు బృందంగా ఏర్పడ్డారు... ఊరూవాడా తిరుగుతున్నారు... కాలనీల్లో కన్పించిన ప్రతి వారికీ అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మట్టి వినాయకుడు ప్రకృతికి ఎంత మేలో వివరించే ప్రయత్నం చేస్తున్నారు... తాజాగా అమీన్‌పూర్‌లో మొదలైన ఈ ప్రయత్నం జిల్లా వ్యాప్తంగా అమలు కావాలని ఆ చిన్నారులు ఆకాంక్షిస్తున్నారు. ఎవరా విద్యార్థులు ఏమిటా కథ? ఇదిగో..

న్యూస్‌టుడే, అమీన్‌పూర్

గతంలో చెరువుల్లో నీటిని తాగడానికి ఉపయోగించే వారు. పరిస్థితులు మారుతున్న కొద్ది పారిశ్రామిక అభివృద్ధితో పాటు పరిసరాలు కాలుష్యమయంగా మారుతున్నాయి. ప్రజల మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ముంచుకొస్తుంది. వినాయక నవరాత్రి ఉత్సవాలు వచ్చాయంటే గతంలో గ్రామంలో చిన్న మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజించేవారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతి కాలనీలో ఇటీవల ఒకటి రెండు గణపతులను ఏర్పాటు చేస్తున్నారు. అది కూడా రసాయనాలతో తయారు చేసిన రంగు రంగుల ప్రతిమలను పెడుతున్నారు. ఆ ప్రతిమలను స్థానికంగా ఉన్న చెరువుల్లో వేయడంతో చెరువులు కలుషితమవుతున్నాయి. చెరువుపై ఆధారపడి జీవించే జీవ జాతులు, పక్షులు, మొక్కల మనుగడ దెబ్బతింటుంది. ఇప్పటికైనా ప్రజలు మారకుంటే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తలెత్తుతాయని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం డీజీపీ తేజ్‌దీప్‌కౌర్ అమీన్‌పూర్ పెద్ద చెరువును దత్తత తీసుకుని కాపాడుతున్నారు. చెరువులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పలు పాఠశాలల విద్యార్థులను లేక్ కమాండోస్‌గా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా.. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామనే ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చారు. వినాయకనవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులనే ఉపయోగించేలా తమవంతు కృషి చేస్తామని ఆ విద్యార్థులు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నారు.



మట్టి వినాయకుడు

కాలుష్య నివారణకు ప్రయత్నం

–నాగలక్ష్మి, ఇంటర్ విద్యార్థిని



రసాయనలతో కూడిన గణపతి విగ్రహాలను వినియోగించడంతో నీటి వనరులకు ముప్పు వాటిల్లుతుంది. కాలుష్యంతో ఇప్పటికే చెరువులు విలవిలలాడుతున్నాయి. దాన్ని నివారించేందుకు నా వంతు కృషి చేస్తా. ముందుగా మా ఇంట్లో వారందరికీ నచ్చజెప్పి మా చుట్టు ప్రక్కల ఉన్న 25మందికి అవగాహన కల్పించి కాలుష్య నివారణ కోసం పాటుపడుతా.

అవగాహన కల్పిస్తా

–పద్మశ్రీ, ఇంటర్ విద్యార్థిని, ఐనోల్



ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించేలా మా గ్రామంలో యువతకు అవగాహన కల్పిస్తాను. సమాజంలో మార్పు రావాలంటే ముందు యువతలో మార్పు రావాలి. అందుకు యువతకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్తాను.

పీవోపీ వినియోగించ వద్దు

–జ్యోతి కుమారి, పటాన్‌చెరు



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలనే విక్రయించేలా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ రసాయనాలతో తయారు చేసిన ప్రతిమలు మార్కెట్లో ఉన్నా వాటిని వాడకుండా మట్టి వినాయకులనే వాడుదాం. ఇందు కోసం నా వంతుగా పదిమందికి అవగాహన కల్పించి మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేస్తా. ఇంటింటి ప్రచారం చేస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది.



ఒక ఇంట్లో వారికి మట్టి వినాయకుల గురించి వివరిస్తున్న లేక్ కమాండోస్

కీలకమైనా కాలయాపనే!



- వర్సిటీల్లో పాలకమండళ్లులేక పనులు వాయిదా
- గాడితప్పుతున్న అభివృద్ధి
- కార్యకలాపాలపై ఆజమాయిషీ కరవు
- సమస్యలు పరిష్కారానికి నోచుకోని వైనం

ఈనాడు, హైదరాబాద్

విశ్వవిద్యాలయాల్లో ఏదైనా అత్యవసరమైన నిర్ణయం తీసుకోవాలన్నా వాయిదా వేయాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నేళ్ల నుంచి ఆయా వర్సిటీలకు పూర్తిస్థాయి పాలకవర్గాలు లేవు. తెలంగాణ ప్రభుత్వం వీసీలను నియమించి ఏడాది దాటింది. అయినా పాలకమండలి సభ్యులను ఇప్పటికీ భర్తీ చేయలేదు. దీంతో నిబంధనల ప్రకారం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా వీలుకావట్లేదు. ఫలితంగా వర్సిటీల్లో అభివృద్ధి పనులు అటకెక్కుతున్నాయి. నిధులను రాబట్టేందుకు ప్రభుత్వాన్ని అడిగేవారు లేకుండా పోయారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇటీవల శతాబ్ది ప్రారంభోత్సవాలు జరిగాయి. దీనికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్లు ప్రకటించింది. ఆ నిధుల్లో ఇప్పటికి కేవలం రూ.50 కోట్లు మాత్రమే ఇచ్చింది. మిగతా రూ.150కోట్లు ఇప్పటివరకు ఇవ్వలేదు. వీటిగురించి ప్రభుత్వాన్ని అడిగే సాహసం ఎవరూ చేయట్లేదు. ఇటీవల న్యాక్ బృందం వర్సిటీలో పర్యటించింది. ఈ పర్యటనకు ముందే పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ఉంటే బాగుండేదని విద్యార్థిసంఘాల నాయకులు వివరిస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్‌లోను న్యాక్ బృందం పర్యటించింది. ఇక్కడ పాలకవర్గం పూర్తి స్థాయిలో కొలువుదీరకపోవడంతో అరకొర పనులే పూర్తి అయ్యాయి. నిధులు రాబట్టడంలోనూ ఈ వర్సిటీ వెనకంజలోనే ఉంది.

అన్నింటికీ వాయిదాలే

నగరంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు అన్నింటికీ దాదాపు పాలకమండళ్లు పూర్తిస్థాయిలో లేవు. అరకొర సభ్యులతోనే వర్సిటీల పాలన సాగుతోంది. సాధారణంగా వర్సిటీల్లో 13మందితో పాలకమండలి ఉంటుంది. అందులో వర్సిటీకి చెందిన వారు ముగ్గురు ఉంటారు. అనుబంధ కాలేజీల నుంచి ఇద్దరు, వివిధ రంగాల నిపుణులు నలుగురు ఉంటారు. వీరితోపాటు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఉన్నతవిద్యామండలి కమిషనర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, వీసీ పాలకమండలిలో ఉంటారు. ఏదైనా ఆర్థికపరమైన, కీలకమైన నిర్ణయాలు తీసుకోవాలంటే కోరం ఉండాలి. ఇదిలేక గత కొన్నేళ్ల నుంచి చాలాముఖ్య కార్యక్రమాలు వాయిదాపడుతున్నాయి. ఉదాహరణకు వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీలు భారీగా ఉన్నాయి. వీటిని ఒప్పంద అధ్యాపకులతోనైనా భర్తీ చేసే కీలక నిర్ణయం వాయిదాపడుతూనే వస్తోంది. శాశ్వత భర్తీలు గత కొన్నేళ్ల నుంచి జరగట్లేదు. దీంతో పాఠ్యాంశాలు పూర్తికాని పరిస్థితి ఉంది. విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలోను వాయిదాలే ఎక్కువ. వీసీలు భర్తీ అయినప్పటికీ.. పాలకసభ్యులను ఇప్పటివరకు ప్రభుత్వం నియమించలేదు. దీంతో కోరంలేక చాలాపనులు వాయిదాపడుతున్నాయి. కొన్ని పనులను ముక్కలుగా విభజించి వీసీలు ఆమోదిస్తున్నారు. వర్సిటీల నిబంధనలకు ఇది విరుద్ధం. అయినా అత్యవసరమంటూ తరచూ ఇలానే పలు కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారు.

నిధుల సమీకరణలోను లోటు..

తెలంగాణలోని పలు విశ్వవిద్యాలయాలకు గత కొన్నేళ్లుగా పాలకమండళ్లు లేక వాటి పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. తెలంగాణ ఏర్పాడి మూడేళ్లుదాటినా రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలకు పాలకమండలి సభ్యులను భర్తీ చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోంది. గత కొంతకాలంగా కేవలం ఎక్స్ అఫీషియో సభ్యుల ద్వారానే విశ్వవిద్యాలయాల పాలన నడుస్తోంది. చాలా యూనివర్సిటీలు సమావేశంలో కనీసం కోరం లేకుండానే నడుస్తున్నాయి. ఈ ఎక్స్ అఫీషియో సభ్యుల ద్వారానే అనేక నిర్ణయాలు తీసుకోవడంతో విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ జోక్యం అధికమవుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులు, వర్సిటీల్లో సమస్యలు తీర్చేందుకు నిధుల సమీకరణ తదితర విషయాల్లో పాలకమండళ్లు లేని లోటు తీవ్రంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో పలు వర్సిటీలకు వీసీలను భర్తీ చేసినా.. పూర్తి స్థాయి పాలకమండళ్లు లేక వారు కీలక నిర్ణయాలను తీసుకోలేని పరిస్థితులు తలెత్తాయి. వర్సిటీల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకమండళ్లు లేక వర్సిటీలకున్న స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు.

'వజ్ర' కాంతులు!

- మినీ బస్సులకు పెరుగుతున్న ఆదరణ
- ఆర్టీసీ యత్నానికి జాతీయ స్థాయి గుర్తింపు



ప్రత్యేకతలివే...

- హైదరాబాద్ – వరంగల్ మధ్య ప్రతి 25 నిమిషాలకు ఒక బస్సు
- హైదరాబాద్ – నిజామాబాద్ మధ్య 35 నిమిషాలకు ఒక బస్సు
- హైదరాబాద్ – వరంగల్ మధ్య నడిచే వజ్ర బస్సుల టిక్కెట్ ధర రూ. 298లు
- హైదరాబాద్ – నిజామాబాద్ మధ్య నడిచే వజ్ర బస్సుల టిక్కెట్ ధర రూ.347లు
- హైదరాబాద్ – వరంగల్ జిల్లాల మధ్య 100 ట్రిప్పులు
- హైదరాబాద్ – నిజామాబాద్‌ల మధ్య 50 ట్రిప్పులు
- ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9.30 వరకూ సర్వీసులు

ఈనాడు, హైదరాబాద్

ప్రజల దగ్గరకు పాలనలా.. బస్సులూ జనం దగ్గరకి వెళ్తున్నాయి. నివాస ప్రాంతాల వరకూ వెళ్లి ప్రయాణికులను ఆహ్వానిస్తున్నాయి. ఊరెళ్లాలంటే.. ఇప్పుడు హైరానా పడాల్సిన పని లేదు. 'వజ్ర' పేరిట మినీ ఏసీ బస్సులు ప్రస్తుతం నేరుగా కాలనీలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రజలకు మరింత చేరువై.. ప్రయాణికుల కష్టాలను తొలగించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ చేపట్టిన ఈ 'వజ్ర' సంకల్పానికి జనం ఫిదా అవుతున్నారు. కుటుంబ సమేతంగా ఇంటి నుంచి బయలుదేరి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి బస్సుస్టేషన్‌కు వెళ్లి ఊరెళ్లాల్సిన బస్సును పట్టుకోవడం ఎంత కష్టమో ఊహించవచ్చు. ఇప్పుడా ఇబ్బందులు తొలగాయని ప్రయాణికులు భావిస్తున్నారు. అందుకే ఆదరిస్తున్నారు. ఇదే ఆర్టీసీకి జాతీయ స్థాయి గుర్తింపును తెచ్చింది. ఫలితంగా ఆర్టీసీ అధికారులు ఈ సేవలను విస్తరించాలనే ప్రయత్నం చేస్తున్నారు.

'ఆర్టీసీ లాభాల బాట పట్టాలి.. కొత్తగా ఆలోచించాలి.. సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల సూచించారు. ఈ క్రమంలోనే 'వజ్ర బస్సులు' తేవాలని ఆర్టీసీ సంకల్పించింది. వాటిని కేసీఆర్ మేలో ప్రారంభించారు. మొదటగా నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు సర్వీసుల్ని ప్రారంభించారు. ఇలా హైదరాబాద్ నుంచి వరంగల్‌కు 50 మినీ బస్సులు.., అటు నుంచి ఇటు 50 బస్సులు నడుస్తున్నాయి. హైదరాబాద్ - నిజామాబాద్‌ల మధ్య ఇటు నుంచి 25.. అటు నుంచి 25 మొత్తం 50 బస్సులు తిరుగుతున్నాయి.



ఇటీవల దిల్లీలో అవార్డు అందుకున్న ఆర్టీసీ ఎండీ రమణరావు, ఇతర ఉన్నతాధికారులు

దేశంలోనే మొదటిసారిగా...

దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన 'ప్రయాణికుల ముంగిట్లోకి ఆర్టీసీ బస్సులు' యత్నానికి జాతీయ స్థాయి అవార్డు వచ్చింది. జాతీయ స్థాయిలో మెరుగైన ప్రజా రవాణా అవార్డు(నేషనల్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఎక్సలెన్సీ అవార్డు)ను ఆర్టీసీ ఎండీ రమణరావుతో పాటు.. ఇతర అధికారులు ఇటీవల దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అందుకున్నారు. ఇంటి దగ్గర్లో ఉన్న బోర్డింగ్ పాయింట్ దగ్గర బస్సు ఎక్కడం.. దిగడం.. ప్రయాణికులు అనువుగా భావిస్తున్నారు. టీఎస్‌ఆర్టీసీ ఆన్‌లైన్ డాట్ ఇన్ వెబ్‌సైట్లో ఆన్‌లైన్లో టిక్కెట్లు తీసుకోవచ్చు. టీఎస్‌ఆర్టీసీ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు.

బస్సు కదలికలు మొబైల్‌లో..

వజ్ర మినీ ఏసీ బస్సుల్లో ట్యాబ్‌ను అమర్చారు. ఈ ట్యాబ్ ద్వారా జీపీఎస్ విధానం అమలవుతోంది. బస్సు ఎక్కడ ఉంది. . ఎప్పుడు మన దగ్గరకు వస్తుందో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఆర్టీసీ నిర్దేశించిన బస్సు స్టాపులో ప్రయాణికులు ఉన్నారనే విషయం ఈ ట్యాబ్ డ్రైవర్‌కు గుర్తు చేస్తుంది.

మరిన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరణ

ఈ బస్సుల్లో ప్రయాణించడానికి జనం అలవాటు పడుతున్నారు. వజ్ర మినీ బస్సులను మరిన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరించే ఆలోచనలో ఆర్టీసీ ఉంది. త్వరలోనే కరీంనగర్, గోదావరిఖనికి ఈ బస్సులను నడుపుతామని ఆర్టీసీ ఎండీ రమణరావు ఇటీవల ప్రకటించారు. టీఎస్‌ఆర్టీసీ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకున్న మొదటి నలుగురు ప్రయాణికులకు ఒక్కో టిక్కెట్‌పై రూ.25 రాయితీ ఇవ్వడంతో మరింత ఆదరణ పెరిగిందని చెబుతున్నారు. మరో వారం రోజుల్లో ఆర్టీసీ డ్రైవర్ దగ్గర ఉన్న ట్యాబ్ ద్వారా టిక్కెట్ తీసుకునే వెసులుబాటును కల్పిస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

తవ్వకాలకు.. ఆన్‌లైన్‌లో అనుమతులు

- అతిక్రమిస్తే సంస్థలపై కేసు నమోదు
- జీహెచ్‌ఎంసీలో ఆన్‌లైన్ అనుమతుల విధానం

రోడ్డు రకం	రుసుము రూ.లలో (మీటరుకు)
సీసీ	1,844
బీటీ	2,275
పాదబాటలు	799
బెర్మ్/డబ్ల్యూబీఎం	285



ఈనాడు, హైదరాబాద్: రోడ్ల తవ్వకాల ప్రక్రియను సక్రమంగా జరిపేందుకు జీహెచ్‌ఎంసీ కసరత్తు ప్రారంభించింది. అందుకోసం ఆన్‌లైన్ అనుమతుల విధానాన్ని అందిపుచ్చుకుంది. దీని వల్ల పూర్తి ఆధారాలు పరిశీలించాకే రోడ్లను తవ్వేందుకు అనుమతి వస్తుంది. తవ్వకం పనులు ప్రారంభించే ముందే ప్రాంతం, ఏ రకం రోడ్డు అనే దాని ఆధారంగా బల్దియాకు రుసుము చెల్లించాలి. సకాలంలో పని పూర్తి చేసి రోడ్డును అప్పగిస్తే వెంటనే మరమ్మతులు చేస్తామని జీహెచ్‌ఎంసీ స్పష్టం చేస్తోంది.

జీహెచ్‌ఎంసీ అందిపుచ్చుకున్న 'ఆన్‌లైన్‌లో రోడ్డు తవ్వకం అనుమతులు' విధానం ఇటీవల రహదారులు, భవనాలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. నిబంధనల ప్రకారం స్థానిక సంస్థ లేదా ఆర్అండ్‌బీ అనుమతి లేకుండా రోడ్లను తవ్వకూడదు. జీహెచ్‌ఎంసీ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా అంతర్జాల అనుమతుల ప్రక్రియను చేపట్టింది. ఆమేరకు ఇంజినీరింగ్ అధికారులకు ఉన్నతాధికారులు సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. అనుమతుల్లేకుండా రోడ్లు తవ్వే వారిపై కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. అలా చేస్తేనే అనుమతులు తీసుకోడానికి ముందుకొస్తారని అన్నారు. ఇదే సమాచారాన్ని వేగంగా గుత్తేదారులకు చేరవేయాలన్నారు. సంస్థలకు ఈ నిబంధనలు అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

వారంలో అనుమతులు.. వారం రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. అనుమతి ఇచ్చే ముందు సంబంధిత సహాయక ఇంజినీరు లేదా కార్యనిర్వాహక ఇంజినీరు క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారు చెప్పిన వివరాలు పరిశీలిస్తారు.

పక్కా ఉద్యోగమంటూ ఎంచక్కా దోపిడీ!



- 3, 6, 9, 12 నెలల శిక్షణకు పలు సంస్థల ఎర
- భారీగా ఫీజులు.. నియంత్రణ లేని వైనం
- నగరానికి చేరుతున్న వేలాది నిరుద్యోగులు
- కిటకిటలాడుతున్న శిక్షణ కేంద్రాలు

పేరుకేమో అవి శిక్షణ సంస్థలు.. వాటిలో చేరితే ఉద్యోగం సంగతి అటుంచితే ప్రతి సంస్థలో.. ప్రతి శాఖలో.. ప్రతి బ్యాచిలో వేలాది మంది అభ్యర్థులు.. కిక్కిరిసిన గదులు.. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు (12 గంటలపాటు) ఏకబిగిన శిక్షణ.. మైకు, స్పీకర్లతో బోధన.. నియంత్రణ లేని ఫీజులు.. లిఫ్టులు లేని భవంతులు.. మెట్లు ఎక్కి, దిగలేక అవస్థలు పడుతున్న నిరుద్యోగులు.. అడగడానికి అందుబాటులో ఉండని నిర్వాహకులు.. వెరసి ఇదీ.. నగరంలో శిక్షణ సంస్థల్లో నిత్యం జరుగుతున్న తంతు.



- **సుమారు 85 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కసరత్తు**
- **2,345 పోస్టులకు 9 ప్రకటనలను జారీ చేసిన టీఎస్‌పీఎస్సీ**
- **నగరంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు 3 లక్షలకుపైగా ఉన్నారు**

ఈనాడు, హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సర్కారు కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించింది. రెండేళ్లలో ఎన్నికలు రానున్నందున అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి సర్కారు కొలువుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు నగరం బాటపట్టారు. బ్యాంకింగ్, బీమా రంగాల్లోనూ ఉద్యోగాల ప్రకటనలు వెలువడటంతో హైదరాబాద్‌కు చేరుతున్న నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. ఇదే అదనుగా పలు శిక్షణ సంస్థలు వారిని ఆకట్టుకొనే పనిలో పడ్డాయి. జాబ్ గ్యారంటీ పేరుతో ప్రవేశాలు ఇస్తున్నాయి. ఏడాదిపాటు ఉద్యోగం పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటిస్తున్నాయి. ఉద్యోగం వచ్చేవరకు తమ సంస్థలోనే ఉచితంగా శిక్షణ పొందవచ్చని నమ్మబలుకుతున్నాయి. అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, చైతన్యపురి, కూకట్‌పల్లి, ఆర్టీసీక్రాస్‌రోడ్డు, అశోక్‌నగర్ తదితర ప్రాంతాలకే పరిమితమైన సంస్థలు ప్రస్తుతం నగరమంతా వ్యాప్తించాయి. ఏదైనా కారణంతో ఇతర ప్రాంతానికి బస మారినా అక్కడ దగ్గరలోని తమ బ్రాంచీలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకుశిక్షణ కేంద్రాలు పలు విడతలుగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఒకే భవనంలో రోజులో నాలుగైదు విడతలుగా ఆయా సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొనే వారిని దృష్టిలో పెట్టుకొని నగరంలోని శిక్షణ సంస్థలు సమయాలను నిర్ణయిస్తున్నాయి. ఉదయం 7 గంటల నుంచి బోధన ప్రారంభిస్తున్నాయి. ఎక్కువ మంది విద్యారులు దీనిలోనే చేరుతున్నట్లు పలు సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు.

శిక్షణ సంస్థలకు ఎందుకింత గిరాకీ..

20 ఏళ్లకే డిగ్రీలు పూర్తి చేసి కొలువుల కోసం లక్షల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగానికి రిజర్వేషన్ ఉన్నవారికైతే 40, 45 ఏళ్లు, ఓసీలైతే 35 ఏళ్ల వరకు ఆయా పరీక్షలు రాసే వెసులుబాటు ఉండటంతో ఆశావహులు లక్షల్లో ఉన్నారు. వీరిలో ఎక్కువమంది ఎప్పుడో యూజీ, పీజీలు పూర్తి చేసిన వారున్నారు. కొంత కాలంగా ప్రైవేటు ఉద్యోగాల్లో కొందరు చేరిపోగా మరికొందరైతే చిన్నచిన్న వ్యాపారలను సాగిస్తున్నారు. ఇలాంటివారంతా కొన్నేళ్లపాటు చదువుకు, పాఠ్యాంశాలకు దూరంగా ఉన్నారు. ఇలాంటివారంతా ప్రస్తుతం సర్కారు కొలువు దక్కించుకోవాలనే ఆలోచనతో శిక్షణ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. వీటిల్లో అయితే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని బోధన సాగిస్తారని వీరి నమ్మకం. దీంతోపాటు ఆయా శిక్షణ సంస్థల్లో అయితే సంబంధిత పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అవే ఇస్తున్నాయి. అదే మెటీరియల్‌ను వ్యక్తిగతంగా బయట పుస్తక దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలన్నా రూ.వేలల్లో ఖర్చు అవుతుంది. అవసరమైనవి ఏవి అనేది ఎంపిక చేసుకోవడం వ్యక్తిగతంగా కష్టమే. అదే ఆయా సంస్థల్లో ఆయా పాఠ్యాంశ నిపుణులు వీటిని ఎంపిక చేసి అందిస్తారని అభ్యర్థుల నమ్మకం. ఇలాంటి పలుకారణాలతో ప్రస్తుతం నగరంలోని పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలకు మంచి గిరాకీ ఏర్పడింది.

ఏదో ఒక ఉద్యోగం షురూ..

ప్రస్తుతం వెలువడనున్న ఆయా శాఖల ఉద్యోగాల్లో ఏదో ఒకదానికి ఎంపికయ్యే వరకు ఉచితంగా శిక్షణ ఇస్తుండటంతో ఆయా సంస్థల్లో అభ్యర్థులు భారీగా చేరుతున్నారు. ఆయా సంస్థలు అభ్యర్థులను ఆకర్షించేందుకు పలు ప్రకటనలను గుప్పిస్తున్నాయి. పలు శిక్షణ సంస్థలు ప్రతి 15 రోజులకు ఒక బ్యాచ్‌ను ప్రారంభిస్తూ అభ్యర్థులను ఆకర్షిస్తున్నాయి. అభ్యర్థులకు అనువైన సమయాలను ఎంపిక చేసుకొనే వెసులుబాటుని అవి కల్పిస్తున్నాయి. వీటిల్లో శిక్షణ తీసుకుంటూనే ఏదోఒక ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొనేవారూ ఉన్నారు. ఆయా సంస్థలు అభ్యర్థులను ఆకర్షించేందుకు 3, 6, 9, 12 నెలల కోర్సులను ప్రారంభించాయి. వీటితోపాటు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు కొన్ని సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. వీటిల్లో శిక్షణ తీసుకుంటే బ్యాంకు, బీమా తదితర పోటీ పరీక్షలకు అవసరమైన బోధన అందిస్తున్నారు. నగరంలో పేరున్న సంస్థల్లో శిక్షణ పొందిన పలువురికి గతంలో కూడా ఉద్యోగాలు రావడంతో వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం నిరుద్యోగులు వీటిల్లో చేరుతున్నారు. ఇదే అదనుగా ఆయా సంస్థలు వీరిని జాబ్‌గ్యారంటీ పేరుతో ఆకట్టుకొని భారీగానే సొమ్ము చేసుకుంటున్నాయి. ఈ సంస్థలు ఇచ్చే ప్రకటనలపై ఎవరి అజమాయిషీ లేదు. దీంతో నిరుద్యోగులను ఆకర్షించేందుకు ఆయా సంస్థలు బోగస్ ప్రకటనలకు తెరలేపుతున్నాయి. గతంలో ఆయా సంస్థల్లో ఉద్యోగం రాలేదంటూ నగరంలో పలు కేసులు నమోదైన సందర్భాలు ఉన్నాయి.

పర్యాటకమెరుగని విద్య!

- **పట్టని విద్యాలయాలు.. శాఖ వద్ద లేని ప్రణాళికలు**
- **అవకాశాలున్నా వినియోగించుకోలేని వైనం**
- **పర్యాటకాభివృద్ధి ఎలానో తెలియని అధికారగణం**



తెలంగాణ పర్యాటక బస్సులు

ఈనాడు - హైదరాబాద్

విద్యార్థులకు వికాసం కావాలి. ఇరుకు బడుల్లో నలిగిపోతున్న విద్యార్థి జీవితానికి వినోదం కావాలి. ఎప్పుడూ పుస్తకాలు.. తరగతి గదులేనా.. విహారం ఉండదా.. అంటే లేనట్టే. ఎంతసేపు మార్కులు.. ర్యాంకులు తప్పించి మరో ఆలోచన లేకుండా సాగిపోతున్న విద్యార్థులకు కాస్త ఆటవిడుపునివ్వాలి. కొన్ని విద్యాలయాలు ఆ ప్రయత్నం చేద్దామనుకుంటున్నా పిల్లల క్షేమం దృష్ట్యా పంపడానికి తల్లిదండ్రులు వెనుకాడుతున్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్ర పర్యాటక శాఖగానీ, పర్యాటకాభివృద్ధి సంస్థగానీ ముందుకు వస్తే తల్లిదండ్రులు నిశ్చింతగా పిల్లలను పంపడానికి సిద్ధంగా ఉంటారు. ఆ ప్రయత్నం జరగకపోవడంతో విజ్ఞాన, విహారయాత్రలు అటుకెక్కుతున్నాయి.

పర్యాటక ప్రచారం లేని సంస్థ..

ఎక్కడైనా పర్యాటక ప్రదర్శన జరిగితే రూ. లక్షలు వెచ్చించి అక్కడ స్టాల్ పెట్టడం.. అధికారులు వెళ్లడం.. తెలంగాణను సందర్శించడానికి రండహో.. అని దండోరా వేయడంతోనే తెలంగాణ పర్యాటకం సరిపెట్టుకుంటోంది. ఎంతటి ప్రచారం ఉంటే అంతగా పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. ఇదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఉన్న వేలాది పాఠశాలలు, కళాశాలలను ఆ శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో అధికారులకే తెలియాలి. ప్రత్యేక బస్సులున్నాయి.. సిబ్బంది ఉన్నారు.. హరిత హోటళ్ల వసతి ఉంది.. అయినా వీటిని వినియోగించుకోవాలనే ధ్యాస తెలంగాణ పర్యాటకానికి లేదు.

వెళ్లి అడిగినవారే కరవు..

నగరంలో వేల విద్యా సంస్థలుంటే.. తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఏడాది మొత్తంమ్మీద పర్యటనలకు తీసుకెళ్లే విద్యాలయాలు ఎన్ని అంటే పట్టుమని పది ఉండటం లేదు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్న మార్కెటింగ్ సంస్థ ఏడాదిలో ఒక్కసారైనా ఏదో ఒక్క కళాశాలకు వెళ్లి మీ అవసరాలు ఏమిటి.. మీ విద్యార్థుల అభిరుచులేమిటి.. విహారంతోపాటు.. వికాసం ఉండేలా.. విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తాం అని అడిగిన పాపాన పోలేదని ఆయా విద్యాలయాల ప్రిన్సిపళ్లే చెబుతున్నారు. ప్రైవేటు సంస్థలు వచ్చి ప్రాజెక్టు రిపోర్టు మాదిరి ఇస్తున్నాయని అంటున్నారు.

దోపిడీకి గురవుతున్న విద్యార్థులు..

తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా అయ్యే యాత్ర ఖర్చుకు రెండింతలు ఎక్కువ ప్రైవేటు సంస్థలు తీసుకుంటున్నాయి. యాత్రకు సంబంధించిన వివరాలు విద్యార్థులకు ఇచ్చి.. తల్లిదండ్రుల నుంచి డబ్బులు ముక్కుపిండి వసూలు చేసి యాత్రలకు తీసుకెళ్తున్నారు. అందులో విద్యాలయాల బలవంతం ఏమీ ఉండదని.. రావాలనుకుంటే రావొచ్చని.. లేదంటే లేదని తెగేసి చెప్పేస్తున్నారు. తోటి విద్యార్థి వెళ్తున్నప్పుడు తమ పిల్లలు ఎలా వెళ్లకుండా ఉంటారని తల్లిదండ్రులు.. ప్రైవేటు టూరు ఆపరేటర్లు అడిగినంత చెల్లించి యాత్రలకు పంపుతున్నారు. ఉదాహరణకు.. ఓ ఇంజినీరింగ్ కళాశాల ఓ యాత్రను నిర్వహించింది. జలవిద్యుదుత్పత్తి అవుతుందో విద్యార్థులకు పరిచయం చేయడం అనేది ఉద్దేశం. కానీ శ్రీశైలంలో విద్యుదుత్పత్తి లేదు. అలాంటప్పుడు జూరాలకు తీసుకెళ్లాలి కదా.. అయినా ప్రతి విద్యార్థి దగ్గర రూ.2,500 వసూలు చేసి మమ అనిపించారు. ఇది ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి కోకొల్లలు. తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ రూ.2 వేలతో తీసుకెళ్లే యాత్రలను రూ.4 వేల చొప్పున వసూలు చేసి సొమ్ము చేసుకుని అందులో కొంత విద్యా సంస్థలకూ ముట్టజెబుతున్నాయి.

రాయితీలను అందిపుచ్చుకోలేని వైనం

విద్యార్థుల విహార యాత్రలకు కేంద్ర ప్రభుత్వం కొంత రాయితీతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. రైలులో పర్యటించడానికి సగం టిక్కెట్ ధర చెల్లిస్తే సరిపోతుంది. ఇదే సమయంలో పాఠశాలల పిల్లలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపితే.. కొంతమేర నిధులు అందే అవకాశం ఉంటుంది. ఇలాంటి ప్రయత్నాలతో విద్యార్థులను తక్కువ టిక్కెట్ ధరతో విహార, విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్లే అవకాశం ఉన్నా ఆ దిశగా పర్యాటకాభివృద్ధి సంస్థగానీ, పర్యాటక శాఖగానీ ప్రయత్నించిన దాఖలాలే లేవు. మా దగ్గరికి వస్తే తీసుకెళ్తామనే ఉద్దేశం తప్ప విద్యార్థుల అవసరాలను అధ్యయనం చేసి వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రకృతి ఒడిలోకి పిల్లలను తీసుకెళ్లాలనే ధ్యాసే లేకుండా తెలంగాణ పర్యాటకం పనిచేస్తోంది. అవకాశాలున్నా అందిపుచ్చుకోలేక తెలంగాణ పర్యాటకం చతికిల పడుతోంది.

- 425 ఏళ్ల పైబడిన చరిత్ర గల నగరం హైదరాబాద్
- నగరానికి చేరువలోనే పర్యాటక ప్రాంతాలు
- దాదాపు 80 ఏసీ బస్సులు
- రవాణా విభాగంలో 100 మంది సిబ్బంది
- ఇలా పర్యాటకాభివృద్ధి సంస్థలో అందర్నీ కలిపితే 750 మంది వరకూ ఉద్యోగులు
- నగరానికి చేరువలో 150 ఇంజినీరింగ్ కళాశాలలు
- గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో 6 వేల పాఠశాలలు
- గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో 2,500 జూనియర్, డిగ్రీ కళాశాలలు

పదోతరగతి
సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.
★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.
★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.
జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?
జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'


దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?
జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.
ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.
జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.
ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.
జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు
ఉదా: డెహ్రాడూన్.
ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?
జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.
ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?
జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.
ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?
జ. $8^\circ 4' - 37^\circ 6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ 7' - 97^\circ 25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.
ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?
జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.
ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?
జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.
ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?
జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.
ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?
జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగునీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS
General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

ప్రతిభ

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- వ్యవధి: ఏడాది.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

చివరి తేదీ: 2 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 32.
- రిజిస్ట్రార్ - 1.
- సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- జూనియర్ ఇంజినీర్ - 3.
- స్టాఫ్ నర్స్ - 4
- జూనియర్ టెక్నీషియన్ - 12.
- జూనియర్ అసిస్టెంట్ - 10.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 15116
- జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- పట్వారీ - 140
- లీగల్ అసిస్టెంట్ - 13
- స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ప్రైమరీ టీచర్ - 4366
- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- డ్రాయింగ్ టీచర్ - 295
- డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్స్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- మ్యూజిక్ టీచర్ - 46
- దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

చివరి తేదీ: 15 సెప్టెంబరు
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 16
- టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 36
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

చివరి తేదీ: 6 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
- **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

చివరి తేదీ: 4 సెప్టెంబరు
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017


హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- సీట్ల సంఖ్య: 23.
- అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

హాయ్! బుజ్జీ!!

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!

టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట


పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X

హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: తమకు సెర్ప్ హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ మండల సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలకు ఐకేపీ ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం మద్దతు తెలిపారు. తమకు సహకారం తెలిపేందుకు వచ్చిన నాయకులకు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పూలమొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ... తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐకేపీ మండల సమాఖ్యలో పనిచేస్తున్న తమకు కనీస వేతనం రూ. 18,500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగిణులకు సెలవులతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్, ప్రవీణ్, శోభన్, నాయకులు పద్మ, మహేశ్, కల్పన, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు మద్దతు తెలుపుతున్న ఐకేపీ ఉద్యోగ సంఘం నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాటినీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ హరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO: ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : ★ సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

★ వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. ★ అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి. ★ వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. ★ అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: ★ మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. ★ చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. ★ తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. ★ మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: ★ పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ★ 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. ★ వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. ★ మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)



సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

✦ 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

✦ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

✦ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

బతుకమ్మ చీరలకు వేళాయే!



బతుకమ్మ ఆటలో ఇలా రంగు రంగులు కాకుండా ఒకే రకంగా చీరలు ఉండనున్నాయి

- మహిళా లబ్ధిదారుల జాబితా సిద్ధం
- పంపిణీకి అధికారుల కసరత్తు
- జిల్లాలో 4,37,413 మంది ఎంపిక

న్యూస్‌టుడే, మనూరు



రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో బతుకమ్మ వేడుకలు జరుపుకునే మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే పేద మహిళలకు చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్రవ్యాప్తంగా చీరల తయారీకి ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ పూర్తిచేసింది. దీనిపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు అందడంతో అర్హులైన వారి మహిళల జాబితా సిద్ధం చేశారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి మహిళకు రూ.230 విలువ చేసే చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. పౌర సరఫరాల శాఖ, లేదంటే మహిళా సమాఖ్యల ద్వారా పంపిణీ చేపట్టేలా... అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తుది నిర్ణయం ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది.

18 ఏళ్లు పూర్తయిన పేద మహిళలకు...

సంగారెడ్డి జిల్లాలో ఆహార భద్రత, అన్నపూర్ణ, అంత్యోదయ కార్డులు కలిగి ఉన్న 3,61,070 రేషన్ కార్డులు ఉన్నాయి. కార్డులకు రాయితీపై నిత్యావసరాలు అందిస్తున్నారు. ప్రతి మహిళ పేరుపై ప్రస్తుతం ఆహార భద్రత కార్డు ఉంది. 3,61,070 కార్డుల్లో 12 లక్షల మంది సభ్యులు ఉన్నారు. మహిళలు 4,37,413 లబ్ధిదారులుగా ఉన్నారు. కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన మహిళలు ఎంత మంది ఉన్నా వారందరికీ చీరలు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరందరికీ బతుకమ్మ చేనేత చీరలను పంపిణీ చేయనున్నారు. అందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సంతోషంగా ఉంది



-అంజమ్మ, కరస్‌గుత్తి

మొట్టమొదటి సారిగా బతుకమ్మ పండుగకు చీరలు ఇవ్వాలనే నిర్ణయం మంచిది. పండుగకు ముందుగానే చీరలు పంపిణీ చేయాలి. ఆలస్యమైతే అందరు దుస్తులు కొనుగోలు చేయాల్సి వస్తుంది.

అదనపు ఖర్చులు తగ్గాయి



-రేఖ, కరస్‌గుత్తి

దసరా పండుగంటేనే ఖర్చుతో కూడుకున్న పండుగ. పెద్ద పండుగకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తామని చెప్పడంతో మేం కొనుగోలు చేయలేదు. ప్రభుత్వమే వాటిని పంపిణీ చేస్తామని చెప్పడంతో మాకు అదనపు ఖర్చులు తగ్గుతాయి. ఇదీ నిరంతరంగా కొనసాగించాలి.

తగిన ఏర్పాట్లు చేస్తున్నాం

-జితేందర్‌రెడ్డి, డీఎస్ఓ, సంగారెడ్డి

బతుకమ్మ సంబరాల సందర్భంగా ప్రతి మహిళకు బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సంబరాలకు ముందుగానే చీరల పంపిణీ చేపడతాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాబితా సిద్ధం చేశాం. 18 ఏళ్ల వయస్సు నిండిన మహిళలందరికీ చీరలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో జిల్లాకు చీరలు వచ్చే అవకాశం ఉంది. వాటిని గోదాముల్లో భద్రపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బతుకమ్మ సంబరాలకు ముందే 4,37,413 చీరలు పంపిణీ చేస్తాం.

ఇందిరమ్మ అప్పుడు.. ఇప్పుడు

ఎప్పుడో ఇందిరాగాంధీ ప్రధాని ఉన్నప్పుడు పేదలకు అందించిన చీరలు మళ్లీ కేసీఆర్ రాకతో ఈ పంపిణీ జరుగుతుండటంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ చీరలు వస్తున్నాయని తెలియడంతో పేద మహిళలు పండుగకు కొత్త దుస్తులు కొనుగోలు చేయడం లేదు. బతుకమ్మ పండుగకు వారం రోజుల ముందుగానే పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజుల్లో జిల్లాకు చేనేత చీరలు రానున్నాయి. ఈ జాబితాను గ్రామాలు, రేషన్ దుకాణాల వారీగా విభజించి పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభం అవుతుండటంతో దీనికి వారంరోజుల ముందే అందించేలా అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు.



రీజియన్ పోటీలకు ఎంపికైన వర్గల్ నవోదయ విద్యార్థులు

ముగిసిన నవోదయ క్రీడోత్సవం



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

వర్గల్, న్యూస్‌టుడే: వర్గల్ నవోదయలో రెండు రోజులుగా ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా జరిగిన క్రీడోత్సవం మంగళవారం సాయంత్రం ముగిసింది. నవోదయ విద్యాలయ సమితి.. సౌత్ ఇండియా రీజియన్ బాల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ క్లస్టర్ జట్ల ఎంపిక కోసం ఈ క్రీడలు నిర్వహించారు. ఈ మీట్ ఆద్యంతం అటు క్రీడాకారుల్లో, ఇటు స్థానిక విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి నింపింది. రాష్ట్రవ్యాప్తంగా 9 నవోదయ విద్యాలయాలకు చెందిన 330 మంది విద్యార్థులు హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో పాల్గొన్నారు. ఆటల వారీగా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 180 మందిని అండర్ 14, 17, 19 బాలబాలికల జట్లుగా ఎంపిక చేశారు. జిల్లాలోని ఆయా క్రీడాసంఘాల తరఫున వచ్చిన రెఫరీలు, పీఈటీలు ఈ జట్ల ఎంపిక నిర్వహించారు. ఇలా ఎంపిక చేసిన మొత్తం 30 జట్ల వివరాలను ప్రిన్సిపల్ వెంకటరమణకు అందజేశారు. ఈ జట్లు ఏపీలోని విజయనగరం(హ్యాండ్‌బాల్), ప్రకాశం-1(బ్యాడ్మింటన్), అనంతపురం(బాస్కెట్‌బాల్), కర్ణాటకలోని రాయచూర్(వాలీబాల్), కేరళలోని మళ్లపురం(ఫుట్‌బాల్) నవోదయ విద్యాలయాల్లో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొంటాయి.

వర్గల్‌కే మొదటి స్థానం

క్లస్టర్ జట్ల ఎంపిక కోసం జరిగిన క్రీడోత్సవంలో వర్గల్ నవోదయ విద్యార్థులు అన్ని క్రీడాంశాలలో సత్తా చాటారు. 33 మంది బాలురు, 21 మంది బాలికలు వివిధ విభాగాలలో క్లస్టర్ జట్లకు ఎంపికై వర్గల్‌ను మొదటి స్థానంలో నిలిపారు. కరీంనగర్ నవోదయ నుంచి 27 మంది ఎంపికై రెండో స్థానంలో, నిజామాబాద్ 21 మందితో మూడో స్థానంలో నిలిచాయి. వరంగల్ 18, రంగారెడ్డి 17, ఆదిలాబాద్ 17, ఖమ్మం 10, మహబూబ్‌నగర్ 5, నల్గొండ నుంచి నలుగురు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ వెంకటరమణ, వైస్‌ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, పీఈటీలు ఆరిఫ్, హేమలత అభినందించారు. వీరంతా ఈనెల 24న రీజియన్ పోటీలు జరిగే ప్రాంతాలకు బయలుదేరి వెళతారు.



పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు

గీతం దూరవిద్యకు జాతీయ గుర్తింపు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం విశ్వవిద్యాలయం దూరవిద్యకు జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని అదనపు ఉపకులపతి శివప్రసాద్ మంగళవారం తెలిపారు. దేశంలో 12రకాల విద్యా సంస్థలను పరిగణలోకి తీసుకున్నారని, వాటిలో ఐదు స్టార్ల రేటింగ్ గీతం విశ్వవిద్యాలయానికి వచ్చాయని వివరించారు.

ఘనంగా పల్లకీ సేవ

సంగం(కె)(ఝరాసంగం): మల్లన్నగుట్ట ఆశ్రమ పీఠాధిపతి బసవలింగమహారాజ్ పల్లకీసేవ, ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహల మధ్య కొనసాగింది. మంగళవారం తుమ్మన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సంగం(కె) గ్రామం నుంచి పల్లకీసేవ ప్రారంభమైంది. భక్తులు ఓం నమఃశివాయ నామస్మరణతో ఊరేగింపు కొనసాగింది. సంగం(కె) గ్రామస్థులు గ్రామం నుంచి మల్లన్నగుట్ట పీఠాధిపతి బసవలింగమహారాజ్‌ను పల్లకిలో కూర్చోపెట్టుకుని కేతకి సంగమేశ్వరస్వామి దర్శించుకుని చీలేపల్లి-కుప్పానగర్ శివారులోనున్న మల్లన్నగుట్ట వరకు ఐదు కిలోమీటర్ల దూరం ఐదు గంటలపాటు పల్లకిని ఊరేగించారు. సంగం(కె), కుప్పానగర్ గ్రామాల సర్పంచులు పారమ్మ, శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్, బీసీసేన తాలుక అధ్యక్షుడు పెద్దగొల్ల నారాయణ, భక్తులు సూర్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది: ఏఐటీయూసీ

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చి హామీ ఏమైందంటూ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం సంగారెడ్డిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లక్ష ఉద్యోగాల భర్తీ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని కోరారు. కార్మికులకు రూ. 18 వేల కనీస వేతనం నిర్ణయించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే యోచన విరమించాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌రావు, ప్రధాన కార్యదర్శి బాబూమియా, నాయకులు భీంరావుపాటిల్, ప్రసాద్, సాయిలు, జీతయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూసుఫ్

సైన్స్ కాంగ్రెస్ ఆవిష్కరణకు వేదిక కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి లింబాజీ

సంగారెడ్డి మున్సిపాలిటీ: సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమం మంచి ఆవిష్కరణకు వేదిక కావాలని జిల్లా నోడల్ అధికారి లింబాజీ అన్నారు. మంగళవారం స్థానిక గాంధీ సెంటినరీ పాఠశాలలో సైన్స్ కాంగ్రెస్‌పై సామాన్యశాస్త్రం ఉపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా స్థాయి ప్రదర్శనకు 40 రోజుల సమయం ఉన్నందున మంచి ప్రదర్శనలు చేయాలన్నారు. స్ఫూర్తిదాయకంగా ఉండే ప్రదర్శలపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, కో-ఆర్డినేటర్ అనిల్ కుమార్, సామాన్యశాస్త్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.